ఆర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

• జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) ఇలా త్రిపాఠీ సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్ఓ కే రమాదేవితో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 31 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 11 రెవెన్యూ శాఖకు, 6 2బిహెచ్కే, 7 వివిధ రకాల పెన్షన్లు సమస్యలపై, 7 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వ రమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభి వృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న హైదరాబాదులో అంబేద్కర్ విగ్రహ విష్కరణ కార్యక్రమం ఉంటుంన్నారు. జిల్లా నుండి 300మంది పాల్గొనేలా మండలాల వారీగా జన సమీకరణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరు బస్సులను ఏర్పాటు చేసి ప్రతి బస్సు లో ఒక లైజన్ అధికారికి కార్యక్రమంలో పాల్గొని తిరిగి మండల కేంద్రాలకు చేరేవరకు బాధ్యతలు అప్పగించాలన్నారు. ఎంపీడీవో, ఎంపీ ఓ, డిప్యూటీ తహసిల్దార్ స్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించాలని అన్నారు. ఈనెల 18న రామప్పలో ఘనంగా వారసత్వ ఉత్సవాలు నిర్వహించుటకు అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.రేపు జిల్లాలో జరగనున్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి మహోత్సవాలను, 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఇటీవల జాతీయస్థాయిలో ములుగు జిల్లా పంచాయతీకి నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతి సతత్ వికాస్ పురస్కారం అవార్డు పొందడంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి మండలంలోరెండు లేదా మూడు గ్రామ పంచాయతీల చొప్పున రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి అవార్డులు పొందుటకు ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీపీఓ వెంకయ్య, సీపీఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డీఆర్డీఓ నాగ పద్మజ, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, డీవైఎస్ఓ వెంకటరమణచారి, డీవీహెచ్ఓ విజయ భాస్కర్, డీసీఓ సర్దార్ సింగ్,రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డి డబ్ల్యూ ఓ ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఏటీడీఓ దేశి రామ్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్న అధికారుల పర్యవేక్షణ

నవతెలంగాణ-వెంకటాపూర్



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పరీక్షా కేంద్రన్ని వెంకటాపూర్ తహసీల్దార్ పండకంటి మంజుల, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఏఆర్ అడిషనల్ కమాండెంట్ సదానందం, వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్ సోమవారం పర్యవేక్షించారు. బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించడం జరిగిందని, పరీక్షలు జరిగే సమయంలో నలుగురి కన్నా ఎక్కువ మంది గుమి కూడవద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు పోలస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించే ఇతర అధికారులు ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకొని వెళ్లవద్దని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఎస్కార్ట్ ద్వారా పరీక్షా కేంద్రం కు పరీక్ష పేపర్ ను తీసుకొని వెళ్లాలని, పరీక్ష పూర్తయిన తర్వాత పోస్ట్ ఆఫీస్ వరకు ఎస్కార్ట్ తో పరీక్ష పేపర్లను తీసుకువెళ్లాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచిం చారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేటప్పుడు గేట్ వద్ద తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. వారి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజకుమారి, ఏఎస్ఐ సాంబారావు, పోలీసులు తులసి, శ్రీలత తదితరులు ఉన్నారు.

ఏఆర్ అడిషనల్ ఎస్పీగా వి శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీగా వేముల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఎస్పీ జే సురేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. 1992 సంవత్సరంలో ఆర్ఎస్ఐగా ఎంపికైన శ్రీనివాస్ పోలీసు శాఖలో ఉత్తమ ప్రతిభ, విధినిర్వహణలో సమర్థవతంగా పనిచేసి, 2006లో రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. వరంగల్ ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాల జిల్లాలో పనిచేశారు. నిజామాబాద్ జిల్లాలో ఏఆర్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్, పదోన్నతి పొంది భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా వచ్చారు. ఏ.అర్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను జిల్లా పరిధిలోని రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండొద్దు : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉండకుండా వేగంగా పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 14 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తేనే, ప్రజల మన్ననలను పోలీసులు పొందుతారని, ప్రజలకు న్యాయం అందించే విషయంలో జిల్లా పోలీసులు పటిష్టంగా పనిచేయాలని అన్నారు. అలాగే జనజీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న భూతగాదాల విషయంలో న్యాయస్థాన ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. బాధితుల ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి న్యాయం చేసేలా పనిచేయాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.



నాయక పోడు సేవా సంఘం కాళేశ్వరం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

నాయక్ పోడు సేవా సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టె భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మంగాయి సడవలి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం సంఘం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఇనుముల బాపు, గ్రామ శాఖ అధ్యక్షులుగా ఇనుముల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఖమ్మం సడవలి, మంగాయి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఇనుముల రాకేష్, సమక్తి కార్యదర్శిగా పెద్ది కిరణ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంగాయి లక్ష్మణ్, కోశాధికారిగా పెద్ది అశోక్ ప్రచార కార్యదర్శిగా మబ్బు శంకర్, సంస్కృతి కార్యదర్శిగా గాదె మధుకర్, కార్యవర్గ సభ్యులుగా పెద్ది నాగరాజ్, పెద్దిరాజు, పొలం శేఖర్, తైదుల రాజబాబు ఇనుముల శ్యామ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రామచంద్రం, కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు గాదె రవీందర్, ఉపాధ్యక్షులు గుంటి నాగరాజు, ఎర్నేని దేవరాజ్, ముత్తారం మండల అధ్యక్షులు రామునేని వెంకటరాజం బచ్చల సతీష్, సమ్మయ్య కొయ్యూరు గ్రామశాఖ అధ్యక్షులు ఊరబెట్టి భాస్కర్ తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చలి ఎర్రయ్య తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మడే కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 11 ఏప్రిల్ 2023

కంటి వెలుగును సర్పంచ్ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పోతుల ఆగమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.



కబ్జాదారులకు అండ.. అసలుదారులకు అన్యాయం..!

• పోలీసుల మార్క్ పాలన..

• వరంగల్ పోలిస్ కమిషనరేట్‌లో విచిత్ర పరిస్థితి

నవతెలంగాన-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరంలో భూకబ్జాలకు సంబంధించిన ఫిర్యాదుల్లో అసలుదారులకు అన్యాయం జరుగుతుండగా, కబ్జాదారులకు పోలిస్ అధికారులు అండగా నిలిచి పోలీసు కమిషనర్‌ను పక్కదోవపట్టిస్తుండడం గమనార్హం. ఇంతేజార్‌గంజ్, ఎనుమాముల పోలిస్ స్టేషన్‌ల పరిధిలో జరుగుతున్న భూదందాల్లో పోలిస్ అధికారులే ప్రత్యక్ష పాత్ర పోషిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. పోలిస్ కమిషనరేట్‌లోకి పట్టాదారులను తీసుకుపోవడం టాస్క్‌ఫోర్స్‌కు అప్పగించి నాలుగు తగిలించడం పరిపాటిగా మారింది. ఇలా చేసినందుకు ఇవే ఫిర్యాదుల్లో నిందితులుగా ఉన్న వారు బయట పోలిస్ కమిషనర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం చర్చనీయాంశంగా మారింది. ఒక పోలిస్ అధికారి రూ.20 లక్షల ముడుపులు తీసుకొని పోలిస్ కమిషనర్‌ను పక్కదోవపట్టించినట్లు ప్రచారం జరుగుతోంది. అసలుదారులను టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కొట్టించి కేసులు బనాయించి వారిని బయటకు రాకుండా పిడి యాక్ట్ పెట్టి లోపల్నే ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. అసలుదారులు జైల్లో ఉండడంతో కబ్జాదారులను ప్రోత్సహించి ఎలాంటి అనుమతులు లేకున్నా వారితో ప్రహరి కట్టిస్తుండడం గమనార్హం. మరో కేసులో రూ.20 లక్షలు తీసుకున్న పోలిస్ అధికారే దళిత లబ్దిదారులకు 121 గజాల పట్టా ఉన్నా వారిని పొజీషన్ మీదకు రానీయకుండా బెదిరించి దొంగ డాక్యుమెంట్లు సృష్టించిన వారికి వత్తాసు పలికి ఇండ్ల నిర్మాణానికి సహకరించడం గమనార్హం. ఈ అధికారి లీలలు తెలియక పోలిస్ కమిషనర్ సైతం ఇరుక్కుపోయే ప్రమాదం ఏర్పడింది.





ఎనుమాములలో భూదందా..

ఎనుమాముల పోలిస్‌స్టేషన్ పరిధిలో భూ కబ్జాలకు సంబంధించి ఇటీవల రెండు ఫిర్యాదులు వచ్చాయి. అవి పోలీసు కమిషనర్ దృష్టికి వెళ్లగా ఒక ఫిర్యాదుపైనే పోలీసు కమిషనర్ స్పందించినట్లు సమాచారం. ఈ కేసులో కార్పొరేటర్ భర్తతోపాటు మరో నలుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుపోయినా, కేవలం కార్పొరేటర్ భర్తపైనే కేసు పెట్టి మిగతా వారిని వదిలేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ వ్యవహారంలో సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం వల్లే వారిని వదిలేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరో ఫిర్యాదులోనూ కార్పొరేటర్ భర్తతో పాటు మరో 7గురిపై ఫిర్యాదు చేసినా వారిపై పోలీసు కమిషనర్ చర్య తీసుకోకపోవడం పట్ల బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫిర్యాదులో కబ్జాదారులుగా ఉన్న వారే కార్పొరేటర్ భర్తను అరెస్ట్ చేశాక పోలీసు కమిషనర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం విస్మయాన్ని కలిగిస్తుంది. పాలాభిషేకం చేసిన వారిలో పలువురిపై భూకబ్జా ఆరోపణలున్నాయి. వారి విషయంలో ఇప్పటికే పోలీసు కమిషనర్‌కు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. అలాంటి వారు పోలీసు కమిషనర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం దేనికి సంకేతం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా పలువురు పోలీసు ఇన్స్‌పెక్టర్ల వ్యవహారశైలి విమర్శలకు తావిస్తోంది. ఎనుమాముల, ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో సివిల్ కేసుల్లో పోలీసు అధికారులు అతి జోక్యం చేసుకోవడమే కాకుండా పోలీసు కమిషనర్‌ను అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పోలీసు శాఖలోనూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ అధికారులపై విచారణ చేయిస్తే నయా భూదందా బహిర్గతమవుతుందని బాధితులు చెబుతున్నారు.

వరంగల్ పోలిస్ కమిషనరేట్ పరిధిలో కొత్త పోలిస్ కమిషనర్‌గా వచ్చిన ఏవీ రంగనాథ్ హయాంలో భూకబ్జాలపై ఫోకస్ పెట్టినా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలు ఆయన దృష్టికి రావడం లేదు. పలువురు పోలీసు అధికారులు భూకబ్జాదారులతో కుమ్మక్కై నాటకీయంగా వారి పనులను చక్కపెట్టుకుంటున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎనుమాముల, ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో తాజాగా నమోదు చేసిన కేసులను పరిశీలిస్తే ఈ కేసుల వెనుక మతలబు ఏమిటో ఇట్టే అర్ధమవుతుంది. తాతలు, తండ్రుల నుండి సంక్రమించిన భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లున్న వారిని నమ్మించి పోలీసు కమిషనర్ సమక్షంలోకి తీసుకు వచ్చి టాస్క్‌ఫోర్స్‌కు అప్పగించి చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భూమికి సంబంధించి గతంలో వున్న సిఐ, స్పెషల్ బ్రాంచ్ అధికారులు నేరుగా వచ్చి డాక్యుమెం ట్లు పరిశీలించి విచారణ చేసిన అనంతరం ఈ వ్యవహారం లో జోక్యం చేసుకోలేదు. తాజాగా వచ్చిన సీఐ భూకబ్జా దారులకు అండగా వుండి చక్రం తిప్పారు. ఈ కేసులో భూకబ్జాదారుడు తన కులానికి చెందిన వాడే కావడంతో ఇక ఆ పోలీసు అధికారి అసలుదారులపై కేసుల మీద కేసులు పెడుతూ ఆశ్రిత పక్షపాతాన్ని ప్రదర్శిస్తుండడం గమనార్హం. గతంలో ఈ అధికారిపై ఆరోపణలున్న విషయం విదితమే.

పట్టాలున్నా సీఐ బెదిరింపులు

దళితులు అధికంగా నివాసముండే ఈ ప్రాంతంలో ప్రభుత్వం 121 గజాలు ఇస్తూ పట్టా సర్టిఫికెట్‌లు జారీ చేసి నా వారిని సైతం సిఐ వదల్లేదు.. బెదిరించి మరీ ఖాళీ చే యించడం గమనార్హం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలనే చెల్ల వంటూ ఈ సిఐ సివిల్ కేసులను ఆయనే స్వయంగా పరిష్కరిస్తున్నాడు. పట్టాలున్న లబ్దిదారులను పొజీషన్‌లోకి రావద్దంటున్న దొంగ కాగితాలను సృష్టించిన కబ్జాదారులకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రోత్సహిస్తుండడంతో బాధితుల లబోదిబోమంటున్నారు. పోలిస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేద్దా మని యోచిస్తున్న తరుణంలో ఎస్సైతో పిలిపించి బెదిరిం చడంతో సదరు బాధితులు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లలేక పోతున్నారు. ప్రభుత్వమిచ్చిన పట్టాలే చెల్లవంటున్న ఈ సిఐ నయా భూదందాపై పోలీసు కమిషనర్ విచారణ చేయించకపోతే కమిషనరేట్ మొత్తం ఇదే దందా నడుస్తుందని ప్రజలు భావించే అవకాశం లేకపోలేదు.

తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం

• మండలంలో పతి ఎకరాకు నీళ్లు తెచ్చే భాధ్యత నాదే : ఎమ్మెల్సీ పల్లా

నవతెలంగాణ-వేలేరు



తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని, కార్యకర్తలు, ప్రజలతో మమేకమయ్యేందుకే ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజయ్య, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని షోడాషపల్లి ఎస్ఎస్ ఫంక్షన్ హల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి వారు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే రాజయ్య సీఎం కేసీఆర్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... వేలేరు మండలంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించే భాధ్యత నాదేనని అన్నారు. మండలంలో డబుల్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. మండలంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందించేవ సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతానని తెలిపారు. రానున్న గృహలక్ష్మీ పథకంలో పేదలైన బీఆర్ఎస్ కార్యకర్తలకు ముందుగా ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రానికి తొమ్మిది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నయాపైసా కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. మొన్న హైదరాబాద్ లో సభలో నరేంద్ర మోదీ పచ్చి అబద్ధాలు మాట్లాడాడని విమర్శించారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 60 లక్షలమందికి రేషన్ బియ్యం ఇస్తే తెలంగాణ ప్రభుత్వం 90 లక్షల మందికి రేషన్ బియ్యం ఇస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని అన్నారు. బీజేపీకి అభ్యర్థులు కరువని అన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏ పనులైన చేయించే భాధ్యత తనదేనని, మిగిలిపోయిన పనులనింటిని పూర్తి చేయిస్తానని హమీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ గడప గడపకు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుం దని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో తెలంగాణ తరహా పథకాలేవని బీజేపీ నాయకులను ప్రశ్నిం చారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో చేయని అభివృద్ధి తెలంగాణలో చేస్తామని బీజేపీ నాయకులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. బీజేపీ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనానికి బిజెపి , కాంగ్రెస్ కొట్టుకుపోయే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, ఎంపీపీ సమ్మిరెడ్డి , జడ్పీటీసీ చాడ సరిత విజేందర్ రెడ్డి, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవాలయ చైర్మన్ శ్రీధర్‌రావు, జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు మరిజె నర్సింగ రావు, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, మండల సమన్వయకర్తలు బిల్లా యాదగిరి, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, గ్రామశాఖల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో చేరేలా కార్యాచరణ రూపొందించాలి

• జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



నూతనంగా నిర్మించిన 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లాల నుంచి ప్రజలు సకాలంలో చేరే విధంగా పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఏప్రిల్ 14న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు జిల్లా నుంచి ప్రజల తరలింపు కోసం చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 125 అడుగులతో ఎత్తయిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ పండుగ వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 300 మంది ప్రజలను తరలించే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 8 బస్సుల్లో 400 మంది ప్రజలను తరలించే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండల హెడ్ క్వార్టర్ నుంచి బస్సుల ద్వారా ప్రజలను తరలించాలని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5 బస్సుల ద్వారా, మంథని నియోజక వర్గం లోని 3 బస్సుల ద్వారా మొత్తం 400 మంది ప్రజలు తరలించాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ఉదయం ప్రజలు వచ్చే విధంగా ముందస్తు సమాచారం అందించాలని, సకాలంలో హైదరాబాద్ కు' చేరుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని, ప్రతి బస్సులో అవసరమైన మేర మంచినీటి బాటిల్లు, ఓఆర్ఎస్, బిస్కెట్, స్నాక్స్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని, వారికి టిఫిన్ లంచ్ డిన్నర్ ఏర్పాట్లు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రూట్ మ్యాపింగ్ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బస్సులు సకాలంలో వచ్చేలా చూడాలని తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి నుంచి ఉదయం 6.30 గంటలకు, మిగిలిన మండలాల నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరే విధంగా ప్రణాళిక చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, డీఆర్డీఓ పురుషోత్తం, జెడ్పీ సీఈఓ రఘువరన్, డీపీఓ ఆశలత, కలెక్టరేట్ ఏవో మహేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సునిత, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమంపై డీజీఎం (పర్సనల్) సమీక్ష సమావేశం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలోని ఆయా గనుల సంక్షేమ అధికారులతో, ఆఫీస్ సూపరింటెండెంట్‌లతో, పిట్ ఆఫీస్ అసిస్టెంట్లతో వివిధ కార్మిక సంక్షేమ కార్యక్రమాలపై సోమవారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన టైం రేటెడ్ ప్రమోషన్లు, టెర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసే ప్రక్రియ, రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించిన 994 క్వార్టర్లను కార్మికులకు కేటాయించే విషయంపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు. వివిధ గనులలో మిగిలి ఉన్న ప్రమోషన్లను గుర్తించి అరువైన వారం దరికీ త్వర త్వరగా ప్రమోషన్లను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రామప్ప కాలనీలో క్వార్టర్లకు అర్హులైన ఉద్యోగులు దరఖాస్తు చేసుకునేలా గనుల ఆఫీస్ సూపరింటెండెంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శివ కేశవరావు , సీనియర్ పీఓ క్రాంతికుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

గామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నియోజక వర్గానికి 2000 ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయిం చిందని, గ్రామసభల మాత్రమే అర్హులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదలు గ్రామాలలో ఇండ్ల స్థలాలు లేక ఇండ్లు నిర్మిం చుకోలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గృహ నిర్మాణానికి 3 లక్షల రూపాయలు ఇస్తానని పేర్కొందని, కానీ ఈ పథకంలో రాజకీయ జోక్యం లేకుండా గ్రామాలలో గ్రామసభల మాత్రమే ఎంపిక చేసి అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. రూ.3లక్షలు కాకుండా ఈ పథకం ద్వారా రూ.5లక్షలకు పెంచాలని అన్నారు. అసలే ఇండ స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూములు కూడా గ్రామసభల ద్వారా మాత్రమే ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి యాకూబ్, వడకపురం సారయ్య, చల్ల రాజిరెడ్డి, వడకాపురం వెంకన్న, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



ములుగు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

• 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు

నవతెలంగాణ - ములుగు

ములుగు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. ములుగు పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన తొమ్మిదవ చాటర్ నైట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్నా పరశురాములు హాజరై మాట్లాడారు. ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు గత తొమ్మిది సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ 320 ఎఫ్ జిల్లాలోనే అవసరాలను ఆదుకోవడంలో ముందంజలో ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు. ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్‌ను స్టార్ లయన్ అవార్డుతో సన్మానించారు. 320 ఎఫ్ డిస్టిక్ ఎలెక్ట్ గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు, ఎలక్ట్రిక్ సెకండ్ వైస్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ.. రూరల్ ప్రాంతంలో ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరార్థన ఆదుకుంటున్నారని అన్నారు. ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్ మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, భవిష్యత్‌లో కూడా క్లబ్ సభ్యుల సహాయ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ కన్నా పరశురాములు, డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ ఎన్ వెంకటేశ్వరరావు, సెకండ్ వైట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎ చంద్రశేఖర్ ఆర్య, డిసిఎస్ అల్లాడి ప్రభాకర్, రీజన్ చైర్ పర్సన్ డి వెంకటస్వామి, జోన్ చైర్పర్సన్ డాక్టర్ రాజిరెడ్డి, జి ఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ అజిత్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ సభ్యులు లు డాక్టర్ శ్రీకాంత్, పింగిలి శరత్, ములుగు లయన్స్ క్లబ్ కార్యదర్శి ముక్కు సుబ్బారెడ్డి, కోశాధికారి మెరుగు రమేష్ ,లయన్ డాక్టర్ ఏ అప్పయ్య ,లయన్ డాక్టర్ పి రఘు, లయన్ డాక్టర్ ఏ ప్రవీణ్ చందర్, లయన్ సాని కొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి సాంబశివ, లయన్ గంగిశెట్టి శ్రీనివాస్, లయన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నరేందర్

నవతెలంగాణ-చిట్యాల



జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ లోకి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షు డు కట్కూరి నరేందర్ ను కార్యద ర్శిగా నియమించినట్లు ఒక ప్రకటన లో ఆయన తెలిపారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా కొనసాగుతున్న తనను జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శులు ని యమించినట్లు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారని పేర్కొన్నారు. కార్మికుల పరిరక్షణ కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని వారు తెలిపారు. తనను నియమించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు వీర మోహన్, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమనాధుని సత్యనారాయణ, జిల్లా , మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు.




బాధిత కుటుంబానికి సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి తండ్రి సమ్మిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. సోమవారం తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు లెంకల రాజిరెడ్డి, ఈర్లసదానందం,గోపు భిక్షపతి,సూర నర్సింగరావు, బోయిని వినోద్, ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్,బుర్గుల ప్రభాకర్,రాంరెడ్డి,రాజు,శివ తదితరులు ఉన్నారు.

అనుక్షణం ఐనిస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 11 ఏప్రిల్ 2023







యువైఎఫ్ఐ రాష్ట్ర ప్రథమ మహాసభలు విజయవంతం చేయాలి : బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

భారత ఐక్య యువజన సమాఖ్య (యువైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 1984లో హైదరాబాద్‌లో యువైఎఫ్ఐగా ఏర్పడి అఖిల భారత స్థాయిలో బారత యువజన ఐక్య సమాఖ్యగా విస్తృతమై దేశ వ్యాప్తంగా యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేస్తోందన్నారు. సామ్రాజ్య వాదులు, కుయుక్తులు కుంపటిలో నేటి యువత కొట్టుమిట్టులాడుతోందన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం యువతను మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాజలింగు, నర్సింగం, లచ్చన్న, స్వామి, నర్సయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ నాయకత్వంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మంథని రవితేజ, లింగాల సమ్మయ్య, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల కుమార్, కార్యదర్శి లింగాల సాగర్, ఎమ్మార్పీఎస్ యువత నాయకులు, కొలుగురి సుమన్, కొలుగురి శ్రీకాంత్, బెల్లంపల్లి ప్రవీణ్, బెల్లంపల్లి ప్రశాంత్, చింతకుంట్ల సాయి, ఇనుగాల ప్రవీణ్, లింగాల ప్రభు కుమార్, చింతకుంట్ల రాము పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల ఐకేపీ వీఓఏ యూనియన్ నాయకులు సోమవారం మహదేవపూర్ ఏపీఎం, ఎస్సైలకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రూ.3900తో చాలీచాలని వేతనాలతో బతుకుతున్నామని, ప్రభుత్వం నుండి రూ.26 వేల వేతనం మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా అందించాలని డిమాండ్ చేశారు. వీవోఏ డిమాండ్లు నెరవేరేవరకు ఏప్రిల్ 6 నుండి 16 వరకు సమ్మె నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోతే 17 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని అన్నారు. మండల ఐకెపి వివో ఎ యూనియం రాజమణి, శ్రీశైలం, సజన్, సారయ్య, రుహీ, స్రవంతి, దేవిక, శ్రీదేవి పాల్గొన్నారు.

నేటి నుండి దర్శనం సమయంలో మార్పులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని దర్శన సమయంలో మార్పులు చేసినట్టు దేవస్థానం ఈవో ఎస్ మహేష్ ప్రకటనలో తెలిపారు. నేటి మంగళవారం నుండి ఉదయం నుండి ఒంటిగంట వరకు, సాయంత్రం 4గంటల నుండి దర్శనల సమయం ఉంటుందని తెలిపారు. సందర్శకులు గమనించాలని కోరారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి నాగయ్య (45) సోమవారం మృతిచెందాడు. నాగయ్య మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. నాగయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇసుక క్వారీ కౌలు డబ్బులు ఇవ్వాలి

నవతెలంగాణ-మహదేవపూర్

ఇసుక క్వారీ కౌలు డబ్బులు ఇవ్వాలని మద్దులపల్లి రైతులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతి పత్రం అందజేశారు. మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ బాల్జాపూర్ శివారులోని కుంట్లం-2 ఇసుక క్వారీలో రెండు సంవత్సరాల కౌలు డబ్బులు ఇప్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు రోజులలో సమస్యను పరిష్కారం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు వెంకటేష్, గట్టయ్య, తిరుపతి సంపతి పర్వతాలు, రవీందర్ బానేష్, వెంకటి సడవలి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

4న సత్యాగ్రహ దీక్ష : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క ఒకరోజు సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరుగుతుందన మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు ప్రకటనలో తెలిపారు. సత్యాగ్రహ దీక్షకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎంపీ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కర్ణాటక ఇన్‌చార్జి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట నాయకులు పాల్గొంటారని విజయవంతం చేయాలని కోరారు.



కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -మహాముత్తారం

కంటి వెలుగును అందరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ములుగు పల్లి గ్రామ పంచాయతీ లో కంటి వెలుగు శిబిరాన్ని వైద్య బందం తో కలిసి రిబ్బన కట్ చేసి అయన ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనుల్లో నిర్లక్ష్యమేలా ?

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో పటేల్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 163వ జాతీయ రహదారి ఫోర్ లైన్స్ ఎక్స్టెన్ష న్ పనులు బిటీ నిర్మాణ పనులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని సెయింట్ మేరీస్ పాఠశాల సమీపంలో రహదారిపై విద్యుత్ స్తంభం అడ్డంగా ఉన్నా దాని చుట్టూ బీటీ పనులు చేపడుతు న్నారు. రాత్రివేళ ఈ విద్యుత్ స్తంభంతో ప్రమాదాలు నెల కొంటున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికార యంత్రాంగం మాత్రం



పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. దీంతో ఆ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతోందని పలువురు పేర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే పనులు సక్రమంగా చేపట్టేలా సంబంధిత పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవా లని, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఒప్పందం ప్రకారం నడుచుకోవాలి

- దీ కాకతీయ ఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



గతంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్దల సమక్షంలో చేసుకున్నటువంటి ఒప్పందం ప్రకారం ఘన్ పూర్ లారీ అసోసియేషన్, ట్రాన్స్ పోర్ట్, ది కాకతీయ ఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నడుచుకుంటే ఏ సమస్య ఉండదని కాకతీయ ఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని ది కాకతీయ ఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా సంయుక్తంగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. గతంలో ఘన్ పూర్ లారీ అసోసియేషన్ వారు లారీలను భూపాలపల్లి లారీ అసోసియేషన్‌లో 35 సంవత్సరాలుగా నడుపుకొని రెండు సంవత్సరాల క్రితం విడిపోయి స్వతహాగా అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. వారం రోజులుగా భూపాలపల్లి లారీ అసోసియేషన్, ఘనపురం లారీ అసోసియేషన్ మధ్య ఓసి -3, 8 ఇంక్లైన్ బొగ్గు లోడింగ్ విషయమై జరుగుతున్న వర్గ పోరు అగ్రిమెంట్ జరగకపోవడం వల్ల సమస్య రెండు సంవత్సరాలుగా నెల కొంన్నారు. ఈ క్రమంలో లోడింగ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదని వివరించారు. ఈ విషయమై గతంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో పలుమార్లు చర్చించుకోవడం జరిగిందని అన్నారు. లోడింగ్ విషయమై ఘన్పూర్ అసోసియేషన్ వారు అగ్రిమెంట్ చేసుకోకపోవడం, పలుమార్లు భూపాలపల్లి లారీ ఓనర్లను దుర్భాషలాడడం, దాడికి ప్రయత్నం చేయడం పలు గొడవలకు దారి తీయడం జరిగిందన్నారు. ఘన్ పూర్ లారీ అసోసియేషన్ వారు గత 35 సంవత్సరాలుగా భూపాలపల్లి అసోసియేషన్‌లో లారీలను నడుపుకున్నారని, భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఓసి కింద భూములు కోల్పోవడం జరిగిందని, ఇంతకుముందు పెద్దల సమక్షంలో నిర్ణయించిన అగ్రిమెంటుకు ఇరువర్గాలు కట్టుబడితే సమస్య సద్దుమణుగుతుందని అన్నారు. ఈ విషయమై అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఘన్‌పూర్ అసోసియేషన్ నాయకులు , ట్రాన్స్ పోర్ట్ వారు సహకరించాలని సభ్యులు కోరారు.

అదుపుతప్పి ఆటో బోల్తా... విద్యార్థులకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదోవతరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం మల్లారం, చిన్నతూండ్ల గ్రామాలకు చెందిన పదిమంది విద్యార్థులు తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష రాసి ఇంటికి వెళుతున్న క్రమంలో తాడిచెర్ల ఎర్రగుంట వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టిందని స్థానికులు తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలు ఉన్నారు. ఈ ప్రమాదంలో తెల్లం స్వరూప, ముక్కెనవేని హరిత, పులిగంటి ప్రణీత్, మేకల హరీష్ లకు తీవ్ర గాయాలు కాగా మిగతావారికి స్వల్ప గాయలైనట్లు తెలిసింది. తీవ్రంగా గాయపడిన



నలుగురు విద్యార్థులకు తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోను అనుభవం లేని, బాలుడు డ్రైవింగ్ చేయడం ద్వారానే ప్రమాదానికి గురైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీరయ్యపై చర్యలేవీ ?

నవతెలంగాణ-మంగపేట

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గొప్ప వీరయ్యపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర ప్రచారకార్యదర్శి పల్లికొండ యాదగిరి, నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మండల అధ్యక్షులు జాడి సాంబ శివరావు, అంబేద్కర్ యువజన సంఘం మండల కార్యదర్శి బసారికాని హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గుగ్గిల్ల సురేష్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో ప్రశ్నించారు. బడుగుల ఆశా జ్యోతి, దేశం కోసం తన జీవితాన్ని కుటుంబాన్ని త్యాగం చేసిన అంబెద్కర్‌ని ధూచించిన గొప్ప వీరయ్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. రాజ్యాంగ రిజర్వేషన్‌తో ఉద్యోగం పొంది రాజ్యాంగాన్ని ఈ ప్రాంతంలో నివసిస్తున్న అణగారిన కులాలను దూషిస్తున్న వీరయ్యను అరెస్టు చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వీరయ్యపై చర్యలు తీసుకోకపోతే మండలంలో దశల వారిగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చ రించారు. వారి వెంట అంబెద్కర్ సంఘం సీని యర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, పరికి శ్రీనివాస్, మెడిద సతీష్, కోడెల నరేష్, నిమ్మగడ్డ ప్రవీణ్, బొడ బొర్రయ్య, జానపట్ల జయరాజు, చిట్యాల రాజశేఖర్, గాజర్ల రాజు, తదితరులు ఉన్నారు.

ఓడిపిలవంచ గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ఒడిపిలవాంచ గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కోడి రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం అయినా బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సినిమాను చూడడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సినిమాను చూస్తూ కొన్ని ఏళ్ల క్రితం తెరపైన గ్రామంలో చూసిన సినిమాలను గుర్తు చేసుకున్నారు. ఒక ఇంట్లో పుట్టాక అన్న-చెల్లి, అన్నా- తమ్ముడు ప్రేమలు ఎలా ఉండాలో, ఒకరికొకరు తోడుగా ఏలా ఉండాలో చూపించిన ఈ సినిమాను చూసి ఆనందించారన్నారు. ఇంట్లో అన్నా చెల్లెలు అన్నదమ్ములు కలిసి ఉండకపోతే అమ్మ నాన్నలు ఎంతగా బాధపడతారో ఈ సినిమాను చూసి తెలుసుకోవచ్చు అన్నారు. ఇంతటి గొప్ప సినిమాను గ్రామంలో ప్రదర్శించినందుకు సర్పంచ్ రవికుమార్‌కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా కార్యదర్శిగా ఇర్ప ప్రభాకర్

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూ ర్(పిఏ) గ్రామానికి చెందిన ఇర్ప ప్రభాకర్ ను నియమిస్తూ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభాకర్ ఆదివాసీ విద్యార్థి సంఘంలోను తదుపరి తుడుందెబ్బ సంఘం లో చురుకైన పాత్ర పోషించారు ఆదివాసీ ఉద్యమ బలోపేతం చేయడంలో అలుపెరగని పోరాటం చేశారు. ప్రభాకర్ సమాజ



సేవ ను గుర్తించి అతని సేవలు సమాజానికి అవసరం అని భావించి సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు. నూతనంగా నియమించబడ్డ సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా కార్యదర్శి ఇర్ప ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో అందరికీ సామాజిక న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- సబ్ రిజిస్టార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

ప్రణాళికతో కూడిన వ్యూహాలను ఎంచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు పుస్తకాలు అందజేశారు. ఉద్యోగావకాశాల కోసం ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చదువుకుంటున్న ఉద్యోగార్థులు వారికి అవసరమైన పుస్తకాలు కావాలని తస్లీమాను కోరగా ఆమె స్పందించి



పుస్తకాలను అందజేశారు. ఉన్నత స్థాయిలో రాణించడానికి పేదరికం అడ్డుకాదని,ఏకాగ్రతతో చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు, పరీక్షల సమయంలో కార్యాచరణ ఏర్పచుకోవాలని, తగిన జాగ్రత్తలు,పాటించాల్సిన మెళుకువలను వారికి వివరించారు.



జూనియర్ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్, సీనియర్ పంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. భవిష్యత్ కార్యచరణ, ప్రభుత్వం ఇచ్చిన హామీలు,సీనియర్లు జూనియర్లకు సహకరించాలనే తదితర సుదీర్ఘమైన చర్చలు నిర్వహించారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఐక్యవేదిక కమిటీని ఏకగ్రీవంగా నియామకం చేశారు. అధ్యక్షుడుగా కర్ణకంటి నరేశ్, ప్రధాన కార్యదర్శిగా మారేపాక కుమార స్వామి, మహిళ అధ్యక్షురాలుగా వేల్పుల సరితా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రతి జూనియర్ కార్యదర్శుల సమస్యలపై పోరాటాలు చేస్తామని ఎన్నికైన కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మల్లిఖార్జునరెడ్డి, ప్రసాద్, వెన్నెల, ప్రవిన్, వంశీ, రాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొంకతి సాంబశివరావు నియామకం

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా మండలంలోని రమణక్కపేటకు చెందిన కొంకతి సాంబశివరావును నియమిస్తూ ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం ఉత్తర్వులిచ్చారు. ఆదివారం మండలంలోని మల్లూరులో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో వారి కోరిక మేరకు ఈ నియామకం చేసినట్లు తెలిపారు. తనను వర్కింగ్ ప్రసిడెంట్ గా నియమించడం పట్ల కొంకతి సాంబశివరావు హర్షం వ్యక్తం చేస్తూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సీతక్క, జిల్లా, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్‌హెచ్ ఆర్సీ మండల అధ్యక్షులుగా చింతల కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేషనల్ హుమన్ రైట్ కౌన్సిల్ (జాతీయ మానవ హక్కుల మండలి) మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్ ను ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా ఎన్ హెచ్ ఆర్సీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సభవత్ నాగరాజు,ప్రధాన కార్యదర్శి వంగ కుమార స్వామి సోమవారం ఉత్తర్వులు జారీ చేసి, నియామక పత్రాన్ని అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా జంబోజు రవిందర్,ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో ఈ బాద్యతలు అప్పజెప్పిన రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పరిస్కారనికి తమవంతు పోరాటం చేస్తామని నూతన కమిటీ తెలిపింది.



కాంగ్రెస్ మల్లారం గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మండలంలోని మల్లారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని నియామకం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య సోమవారం తెలిపారు. అధ్యక్షుడుగా నేరేడు కొమ్మ రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా లింగన్నపేట మురళి,ప్రధాన కార్యదర్శిగా గిర్నేని రాజేశ్వరరావు, కోశాధికారిగా పొలసాని రవిందర్, కార్యదర్శిగా లింగన్నపేట శ్రీదర్,ముఖ్య సలహాదారుగా భూక్య రాజునాయక్,గౌరవ అధ్యక్షులుగా చెప్యాల మాధవ రావు తోపాటు ఐదుగురు కార్యవర్గవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి సభ్యుడు అవిర్నేని ప్రకాష్ రావు, శ్రీనివాసరావు, నాగరాజు,ఆగమ రావు,శంకర్, బొందయ్య, బలరాం, సమ్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి జగన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బాధిత కుటుంబాన్ని



ఆదివారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, సీపీఓ కె శామ్యూల్, డీఆర్‌డీఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మంగపేట, కమలాపురం, రాజుపేట పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేష్ తెలిపారు. రెండు మూడు రోజులుగా మండలంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చల్లని మజ్జిగ ప్యాకేట్స్ ను అందజేసినట్లు తెలిపారు. కాగా టస్ట్ సభ్యులను మండల ప్రజలు అభినందంచారు. ఈ కార్యక్రమంలో బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, గుమ్మల పుష్పంత్, మాటూరి లోకేష్, తేజ కనుకుంట్ల నాగరాజు, డిజే వెంకట్, ఉండవల్లి వెంకట్, రమేష్ పాల్గొన్నారు.



యంగ్ స్టార్ బాల్ బ్యాట్మెంటన్... చలివేంద్రం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా యంగ్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు మామిడిశెట్టి రవీందర్, యూత్ సభ్యులు సతీష్, శంకర్, సుఖేందర్, అంజాద్ పాషా, సదానందం, దేవేందర్, రాజన్న, మల్లేష్, శివ, తిరుపతి, స్వామి, కుమారస్వామి, దుర్గయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ- కాటారం

మండలం లోని ఎంపీయూపీఎస్ జాదారావుపేట పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎన్‌వి ఎస్ రాజారావు సోమవారం పాఠశాల విద్యార్థులకు దాదాపు పదివేల రూపాయల విలువ చేసే దుప్పట్లను ప్రధానోపాధ్యాయులు సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గతంలో కూడా రాజారావు ఉపాధ్యాయుడు పూర్వ విద్యార్థుల ద్వారా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆట వస్తువులను, మ్యాట్స్ పంపిణీ చేయించడంతో పాటు విద్యార్థులకు రెండుసార్లు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేయించారు. పాఠశాల అభివృద్ధికి విరాళాన్ని అందించి సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం రాజారావు ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



గ్రామస్తులు, పెరిక కుల సంఘం ఔదార్యం

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల రేగొండ మండలంలోని నిజాంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగల చంద్రమౌళి అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబానికి పెరిక కులస్తులు, గ్రామస్తులు రూ.30 వేల ఆర్థిక సహకారాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరు ఆర్థిక సహకారం అందించారని పెరిక కుల సంఘ అధ్యక్షులు మైదం రవి, గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు మండల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-కాటారం

మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్‌ను సోమవారం జిల్లా మున్నూరు కాపు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ కాళేశ్వర ముక్తేశ్వర మున్నూరు కాపు సత్రం కోసం కోటేశ్వర్ ఎంతో కష్టపడుతున్నారని, మున్నూరు కాపు సంఘం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కోటేశ్వర్ మాట్లాడుతూ మున్నూరు కాపులంతా రానున్న రోజుల్లో సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కావాలా శేఖర్, చీమల వంశీ, తోట వెంకటస్వామి, తోట సమ్మయ్య, ముక్తి తిరుపతి, గోనె మహేష్, మనోహర్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-దుగ్గొండి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, గ్రామ సమైక్య అధ్యక్ష కార్యదర్శులకు సోమవారం స్వచ్ఛ భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని తడి చెత్తను, పొడిచెత్తను వేరువేరుగా డంపింగ్ యార్డ్ లోకి తరలించి వర్మీ కంపోస్ట్ తయారీకి సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్, ఏపీఎం రాజ్‌కుమార్, శ్రీనివాస్, స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శులు, మహిళా సమైక్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేటలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తనవంతు బాధ్యతగా అందజేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హామీ ఇచ్చారు. సీతంపేటకు గ్రామస్తులు, పార్టీ నాయకులు, ఆయా పార్టీల ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేను కలిసి హనుమాన్ దేవాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హనుమాన్ దేవాలయానికి పై కప్పు కోసం తనవంతు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ మ్యాక భగవాన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు క్రిష్టాది రమేష్, కృష్ణాది రాజేశ్, బండారి అశోక్, కనకాచారి, రాజయ్య, సారయ్య, తదితరులున్నారు.

ఇళ్ల స్థలాలు దక్కేంత వరకు పోరాటం : బీఎల్ఎఫ్



నవతెలంగాణ-సుబేదారి

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేంతవరకు పోరాటం ఆగదు అని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ ఫ్) హనుమకొండ జిల్లా కన్వీనర్ నీల రవీందర్, వరంగల్ పార్లమెంటరీ కో- కన్వీనర్ మాస్ సావిత్రి గారు అన్నారు.బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి మెమోరండం ఇవ్వడంజరిగింది. ఈ సందర్భంగా నీల రవీందర్, మాస్ సావిత్రి మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని ఇంటి బందు పథకం ప్రవేశపెట్టి ప్రతి పేద కుటుంబానికి ఇంటి బందు పథకం కింద పది లక్షల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 58, 59 జీవోను 2022 సంవత్సర వరకు వర్తింపచేసేలా జీవోను సవరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏ ఐ కె ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హేన్ రెడ్డి హంస రెడ్డి, ఏ ఐ ఫ్ డి ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున,బిఎల్ఎఫ్ నాయకులు భూమయ్య, ఉదయ్,రామ్మోహన్,బాణేష్ కళ్యాణి ,సుధాకర్, మొగిలి, పార్వతి, అశ్విని ,ఇంద్ర సదానందం, కాజా బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

కమిషన్ చైర్మన్ పదవి మహిళకు కేటాయించాలి

టీఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాజీపేట మండలం దర్గా కాజీపేట్ జాగీర్‌లోని అంబేద్కర్ భవన్లో టీఎంఎం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు గడుస్తున్నా రాష్ట్రంలో 25 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు (ఎస్సీ/ఎస్టీ) రక్షణ, సంక్షేమం, రిజర్వేషన్ చట్టాల అమలులో జరుగుతున్న అన్యాయాలను అధిగమించేందుకు కమిషన్‌ను ఆశ్రయించే వర్గాలవారికి పూర్తిస్థాయి కమిషన్ లేకపోవడంతో సరైన న్యాయం జరగడం లేదు అని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు ఎస్సీ, ఎస్టీల వర్గాలకు వెంటనే న్యాయం అందాలనే సదుద్దేశంతో జాతీయ స్థాయిలో ఉమ్మడిగా ఉన్న ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను 2006లో జాతీయ ఎస్టీ కమిషన్, జాతీయ ఎస్సీ కమిషన్ అని రెండుగా విభజించి రెండు వర్గాలకు రాజ్యాంగ బద్ధంగా ఆ కమిషన్ తన సేవలను అందిస్తున్నామని చెబుతోంది కానీ నిబంధనలకు అనుగుణంగా ఈ సేవలు ఇరువర్గాలకు చేరడం లేదన్నారు. వీలైయినంత త్వరగా ఈ కమిషన్ చర్యలు చేపడితే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలనాపరంగా అనివార్యమైన విభాగాలను మాత్రమే అడాప్ట్ చేసుకొని ఎస్సీ/ఎస్టీ వర్గాలకు సంబంధించిన విభాగాలను అడాప్ట్ చేసుకోవడం మాత్రం వదిలేశారని ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ కమిషన్ విషయంలో జాప్యంచేస్తూ గత ఏడేండ్లుగా ఆ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న కవిత తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని మహిళలకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ట్యాంక్ బండ్ సమీపంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం బౌద్ధ సాంప్రదాయ ప్రకారము ఆవిష్కరించాలని అని కోరారు.

ఎస్సీ,ఎస్టీలపట్ల వివక్షతను ప్రదర్శించడం మానుకొని హైకోర్టు తదుపరి విచారణ కంటే ముందే నిబంధనలకు అనుగుణంగా చైర్మన్, ఐదుగురు సభ్యులతో పూర్తిస్థాయి కమిషన్ ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బందెల యశోద, బందెల కనకలక్ష్మి, కునమల్ల సుజాత, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రమేష్‌కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉసిల్ల దయాకర్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మన్నె శ్రీనివాస్, హనుమకొండ, వరంగల్ మహిళా అధ్యక్షురాళ్లు బందెల రజిత, మన్నెలత గుడిపాటి విజయలక్ష్మి, బండి సతీష్, పూనమల్ల సుచరిత, బందెల కళావతి, బందెల రాజేశ్వరి, కునమల్ల వాణి, నెలకంటి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

నవతెలంగాణ-హనుమకొండ

భారత రాజ్యాంగ నిర్మాత భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని విగ్రహావిష్కరణకు అందరూ హాజరై విజయవంతం చేయాలని వంచిట్ బహుజన ఆగాడి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి రంజిత్‌కుమార్ కోరారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న హైదరాబాదులో దళితగిరిజన బహుజన నాయకుడు సకల జనులందరికీ ఆర్థిక సామాజిక న్యాయం అమలులోకి వచ్చే విధంగా పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వంచిత్ బహుజన ఆగాడి జాతీయ అధ్యక్షుడు ప్రకాష్ అంబేద్కర్ చేతుల మీదుగా (అంబేద్కర్ మనవడు) జరుగుతుందని ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా నుండి బీబీఏ సలహాదారు కుంచం సాయిలు, ములుగు జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్, జిల్లానాయకులు శంకర్ తదితరులు హాజరవుతారని వరంగల్ జిల్లా నుండి అధికసంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



కలెక్టరేట్ వద్ద కేసీఆర్ కాలనీవాసుల గోడు

ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని వేడుకోలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని కేసీఆర్ కాలనీకి చెందిన మహిళలు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్సకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమకు ఇండ్లస్థలాలు కేటాయించి వాటికి పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన వ్యక్తి ఎండి. గౌస్‌పాషా మాట్లాడుతూ సుమారు ఏడేళ్ల క్రితం సర్వేనెంబర్ 767, 768లో మొదట కేసీఆర్ కాలనీవాసులు గుడిసెలు వేసుకున్నారని అయితే అది నాళా స్థలమని అక్కడ ఇళ్లకు పట్టాలివ్వడం కుదరదని అప్పటి రెవెన్యూ అధికారులు చెప్పగా మరోచోట జక్కలొద్ది ప్రాంతంలోని 170/2 సర్వే నెంబర్లు 262 మందికి ఇండ్లజాగాలు వస్తున్నట్టు అప్పటి తహశీల్దార్ రవీందర్ చెప్పా రని తెలిపారు. కానీ నేటివరకు ఇండ్ల స్థలాలువాటికి సంబంధించిన పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీకి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు పెట్టుకున్నా కూడా తమకు ఇంతవరకు న్యాయం జరగటం లేదని కలెక్టర్ శ్రీవత్సకు విన్నవించారు. కొందరు రెవెన్యూ అధికారులు తమకు పట్టాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తాము జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వద్ద కూడా వెళ్లి తమ బాధ విన్నవించినట్లు గౌస్‌పాష చెప్పారు. మంత్రి తమ విన్నపాన్ని మన్నించితాము ఇచ్చిన మెమోరాండంపై సంతకం చేసి జిల్లా కలెక్టర్‌ను కలవమని చెప్పినట్లు చెప్పారు. ఇండ్లు లేని పేదల అయిన టువంటి తమకు వెంటనే ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని అక్కడికి వచ్చిన మహిళలు అధికారులను కోరారు.

కాలనీవాసులకు అండగా ఉంటా : నన్నపనేని

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ కేఎల్ మహేంద్రనగర్ కాలనీవాసులకు అండగాఉంటానని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం జీవో 58,59 అమలుపై అవగాహన సదస్సులో భాగంగా ఎమ్మెల్యే నరేందర్ కాలనీవాసులకున్న అపోహలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గృహలక్ష్మీ పథకం ద్వారా రూ.3లక్షలు, డబుల్ బెడ్ రూమ్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, సోమిశెట్టి ప్రవీణ్, బోగి సురేష్, శ్రీను, మరి శ్రీను, అధ్యక్షుడు సోల రాజు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

ప్రజలకు, పార్టీకి వారధులుగా కార్యకర్తలు పనిచేయాలి

ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విజ యాన్ని ఎవరు ఆపలేరని ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనాచారి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. మండల కేంద్రంలోని సాయిని గార్డెన్స్‌లో మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం అంబరాన్నింటింది. కార్యకర్తల్లో నూతనోత్తేజాన్నినింపేందుకుఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రసంగం అద్యంతం ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనచారి మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో తెలంగాణలో పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నాయని కనీసం తాగునీరు, సాగునీరు, రహదారులు, వసతి గృహాలలో భోజన సౌకర్యాలు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలకు సిద్ధపడ్డారన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమాన్ని తన ఊపిరిగా భావించి రాష్ట్రా న్ని సాధించుకు న్నామన్నారు. ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రతి గ్రామం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఉపాధి అవకాశాలతో మూడుపువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతంచేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలోచర్చకు తీసుకురావాలని అలాగే సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, రైతు బంధు మండలకోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్, పీఏసీఎస్ చైర్మెన్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజుపేట ఏజన్సీలో మట్టిమాఫియా..

క్వారీగా మారిన మొండికుంట

ధ్వంసమవుతున్న చెరువులు, కుంటలు

1/70 చట్టం అడుగడుగునా ఉల్లంఘన

చోద్యం చూస్తున్న సాగునీటి ఇంజనీర్లు..రెవెన్యూ అధికారులు

పర్మిట్‌లేని వాహనాలకు పోలీసు పచ్చజెండా..!



నవతెలంగాణ-నర్సంపేట

రాజుపేట ఏజన్సీలో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండ పోయింది.. సహజ నీటి వనరులైన చెరువు కుంటలు ధ్వంసమౌతున్నాయి..సాగు నీటికి ఉపయోగపడాల్సిన చెరువులు మట్టి మాఫియాకు ప్రధాన ఆదాయవనరుగా నిలిచాయి. నర్సంపేట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న రాజుపేట ఏజన్సీ పరిధిలోని చెరువులను యధేశ్చగా తవ్వకాలు చేస్తున్నా నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు కన్నెత్తైనా చూడకపోవడంపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక మైనింగ్‌శాఖ అధికారులు ఉన్నా లేనట్టే అనే చెప్పాలి. పాకాల రోడ్డులోని మొండికుంటలో పగలు, రాత్రి వేళల్లో జేసీబీ, ఇటాచీ యంత్రాలతో ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తూ ఒక్కోటిప్పర్‌పై రూ.4,500లకు మించి అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. ఫలితంగా అక్రమార్కుల ఆగ డాలకు చివరకు మొండికుంట రూపమే కానరాకుండా పోయింది. అర్థరాత్రి తవ్వకాలపై పోలీసు 100కు కాల్ చేసినా ఫలితం లేకుండా పోయిందని చుట్టు ప్రక్కల రైతులు వాపోతున్నారు. 1/70 చట్టం ఉల్లంఘన సాగుతున్నా రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు స్పందించకపోవడం చోద్యంగా మారింది. చెరువులను రక్షించడంలో అధికారులు ఆదమరిచారనడానికి ధ్వంసమైనా మొండి కుంటే నిదర్శనంగా కన్పిస్తుంది. నిత్యకృత్యమైన ఈ మొరం దందా అంతా అధికారుల కనుసైగల్లోనే సాగుతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి..

అక్రమార్కులకు ఆదాయ వనరు..

పర్మిట్ లేని టిప్పర్‌లపై పోలీసుల నిఘా కరువు

రాజుపేట ఏజన్సీ గ్రామ పరిధిలోని పాకాల రోడ్డు సమీపంలోని సర్వే నెంబర్ 117 పరిధిలోని దాదాపు 5ఎకరాల విస్తీర్ణం కలిగిన మొండి కుంట అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. చెరువు కుంటను క్వారీగా మార్చేసి ధ్వంసం చేశారు. 1/70 చట్టం ఏజన్సీ గ్రామ పరిధిలో చీపురు పుల్ల ముట్టుకున్న కేసులు పెట్టిన దాఖలాలు ఉండేవి. అలాంటిది ఏకంగా చెరువుల్లో తవ్వకాలు చేస్తూ బహాటంగా ప్రధానరహదారిపై పర్మిట్ లేకుండా మొరం లోడుతో టిప్పర్‌లు, ట్రాక్టర్‌ల్లో తీసుకెళ్తున్నా పోలీసులకు కానరాకపోవడం చోద్యంగా మారింది. పేదలపై ఝులుం ప్రదర్శించిన అధికారులు అక్రమార్కులపై ఎందుకింత మక్కువని పలువురు ప్రశ్నిస్తున్నారు.1/70 యాక్టు ఉల్లంఘించినా రెవెన్యూ, పోలీసు అధికారులు ఎలాంటి చట్టపమైన చర్యలు చేపట్టకుండ ప్రేక్షక పాత్ర వహించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

చెరువులను గాలికొదిలిన సాగునీటి ఇంజనీర్లు..



ఇక సహజ నీటి వనరులను పరిరక్షించాల్సిన సాగు నీటి ఇంజనీరు అధికారులు కనీసం కన్నెత్తైనా చూడని వింత దుస్థితి. చెరువులపై ఉన్నత ఇంజనీరు అధికారుల పర్యవేక్షణ కూడా లేకుండా పోయింది. నర్సంపేట పట్టణంలోనే సాగు నీటి శాఖ సూపరిండెంటెండ్ ఇంజనీరు కార్యాలయం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవల సాగు నీటి ఇంజనీరు కార్యాలాయాలన్నీ ఒకే గొడుగు కింద తీసుకొచ్చినా ఇంకా పర్యవేక్షణ లేకపోవడం విడ్డూరంగా మారింది. సాగు నీటి వనరులైన చెరువు కుంటలు, కాల్వలను పరిరక్షించాల్సిన ఇంజనీరు అధికారులు ఇలా విధులను ఆదమరిచడం విమర్శలకు తావునిస్తుంది.

ఇప్పటికైన సాగునీటి ఇంజనీరు, రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో చర్యలుచేపట్టి చెరువు కుంటల ను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. చెరువుల్లో అక్రమ తవ్వకాలు చేసి ధ్వంసానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

చెరువులో 'ఉపాధి' జాతర



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని చిర్రకుంట చెరువులో ఉపాధిహామీ పనులలో భాగంగా పూడికతీత పనులు జరుగుతున్నాయి. సోమవారం ఆ ప్రాంతం జన జాతరను తలపించింది. గ్రామంలోని కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తూ మాందారి పేట మూలమలుపు వద్ద జరిగినరోడ్డు ప్రమాదంలో గత ఏడాది నలుగురు కూలీలు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా, ఇటీవల పరకాల శివారు చలివాగు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురుకూలీలు దుర్మరణం చెందారు. కూలీలు కూలీ పని కోసం సుదూర ప్రాంతాలకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోతున్నారని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు, మౌలికవసతులు ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. దీంతో కూలీలందరూ ఉపాధి పనులలో పాల్గొనడంతో జన జాతరను తలపించింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టీఏ గౌతమ్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి, కూలీలు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదు



నవతెలంగాణ-సంగెం

మండలంలో ప్రభుత్వ భూములలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు భూపోరాటాలు ఆగవని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ అన్నారు. సోమవారం మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఎంసిపిఐ(యు) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ గోనె రామచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ హాజరై మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి ఇల్లులేని నిరుపేదలను సమీకరించి గుడిసెలు వేయడానికి ఎంసిపిఐ పార్టీ గుడిసెల పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారు,కబ్జాదారులు ఆక్రమించుకుంటే వారి మీద ఏకేసులు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం చూస్తున్నదన్నారు.నీడలేని నిరుపేదలు నివసించడానికి గుడిసె వేసుకుంటే ఆ గుడిసెలను పోలీసు యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం ఆ గుడిసెలను కూల్చివేసి కాల్చివేస్తున్నారన్నారు. తీగరాజుపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 48లో ఎకరం 11గుంటల ప్రభుత్వ భూమిలో శనివారం పేద ప్రజలు ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను పోలీసు యంత్రాంగం,రెవెన్యూ యంత్రాంగం ఆ గుడిసెవాసులను బెదిరించి ఆ గుడిసెలను తగలబెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా 48 సర్వే నెంబర్ లో 1.11 ఎకరాల భూమిని సర్వే చేయించి హద్దులు చూపాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగం మీద ఉన్నదన్నారు.వెంటనే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. లేనిపక్షంలో ఇళ్ల స్థలాలు లేని వారిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండలనాయకులు గోనే రామచందర్, రౌతు శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు రౌతు రేణుక, రాగి రవి, యువజన సంఘం నాయకులు ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్




నవతెలంగాణ-ఆత్మకూర్

అసమానతలకు కారణమైన మనువాదాన్ని బహిష్కరించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై హనుమకొండ జిల్లా కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బైక్‌యాత్రను ప్రారంభించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించాలని ఉన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం 3వేల సంవత్సరాల నాటి మనువాదాన్ని రాజ్యాంగంగా ప్రవేశపెట్టినందుకు కుట్ర పన్నుతుందని అన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని,అంబానీ ల కార్పొరేట్ సంస్థలకు అమ్ముతూ దళిత గిరిజన రిజర్వేషన్లు లేకుండా కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. మైనార్టీ, దళితులపై దాడులు చేస్తూ ప్రశ్నించిన మేధావులను, జర్నలిస్టులను కిరాతకంగా హత్యలు చేస్తున్నారని అన్నారు.


తెలంగాణలో బీజేపీ గుండాలు దళితులపై దాడులు చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత బహుజనులందరూ ఐక్యంగా ఉండే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 14 మండలాలలో కొనసాగుతు ఏప్రిల్ 14న అంబేద్కర్ సెంటర్ వద్ద ముగుస్తుందని ఈ యాత్రకు మేధావులు విద్యావంతులు మద్దతు పలకాలని కోరారు. ఈ బైక్ యాత్రలోలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, దానబోయిన రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు హర్షం రాంకి, బొట్ల కుమార్,మామిడి రమేష్,గజ్జి కోటేశ్వర్, అనిల్, రేనుకుంట్ల చందర్, కేవీపీఎస్ నాయకులు రెనుకుంట్ల సుమన్, బొట్ల కుమార్, దామెర రాజు, జడరమేష్, పొట్లపల్లి రాజు,చరణ్,కట్కూరికిరణ్,జన్నుబాబు,శంకర్ పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ



నవతెలంగాణ-సంగెం

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీపథకాన్ని రైతు కూలీలకు సద్వినియోగం చేసుకుని ఆర్థికపరిపుష్టి సాధించాలని ఎంపీపీ కందగట్లకళావతి నరహరి అన్నారు. మండలం లోని ఆర్లకుంట చెరువులో ఉపాధిహామీ పనులను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం గ్రామంలో రైతు కూలీలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కూలీలు ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు, పండ్లరసాలు,ఆహారంతో పాటు నీళ్లు ఎక్కువగా తాగాలని పలు సూచనలు చేశారు. ఉపాధిహామీ పనులు చేసే ప్రతి ఒక్కరు ప్రస్తుత ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని ఎండదెబ్బ తాకకుండా టెంట్లు వాడాలన్నారు. ఫస్ట్‌ఎయిడ్‌బాక్స్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు.కూలీలు అందరూ సమయపాలన పాటించి పనులు సక్రమంగా చేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటివెంకటయ్య, ఉపసర్పంచ్ దూడయ్య, పంచాయితీ కార్యదర్శి వాజిత్,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.


కోమటిపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఎంపీపీ చంద్ర మోహన్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరి దాహం తీర్చడం కోసం, బాటసారుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర మహసభ కార్యదర్శి నీలం దుర్గేష్, కోమటిపల్లి సర్పంచ్ నీలం యాకయ్య, తొనుపునూరి సతీష్, గడ్డం యాకమూర్తి, శ్రీనివాస్, యాక సాయిలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు విదేశీ ఉద్యోగావకాశాలు : జిల్లా ఉపాధి కల్పనాధికారి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

తెలంగాణ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ చేయబడ్డ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా యువత విదేశాల్లో ఉద్యోగావకాశాలు పొందొచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టామ్‌కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, హంగేరి, రొమేనియా, కెనెడా, జర్మనీ, జపాన్, యూకేలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం టామ్‌కామ్ యూకేలోని రాయల్ పాప్‌వర్త్ హాస్పిటల్, కేంబ్రిడ్జి యూనివర్సిటీ, రాయల్ బోరస్ హాస్పిటల్‌లలో క్యాథ్‌ల్యాబ్‌నర్సులు, స్టాఫ్‌నర్సులు, స్టబ్, వార్డు నర్సుల నియామకం ప్రక్రియలను సులభతరం చేస్తోందని, ఈ ఉద్యోగాలకు 2 సంవత్సరాల అనుభవంతో పాటు నర్సింగ్‌లో డిప్లోమా, డిగ్రీ ఉండాలని, వివరాలకు 9502894238 ఫోన్‌లో సంప్రదించాలని ఆమె తెలిపారు.



జార్జిరెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు

విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రదాత, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ విద్యాసంస్థలు, గ్రామాల్లో విస్తృతంగా జరుపాలని పీడీఎస్‌యూ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన గోడపత్రికను తొర్రూర్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ అశాస్త్రీయమైన, రాజ్యాంగ వ్యతిరేకమైన, అగ్రకుల బ్రాహ్మణీయ భావజాలానికి అనుకూలమైన విద్యా విధానాన్ని తీసుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందరికీ అమలు చేస్తానని ఇచ్చిన హామీతప్పాడని ఆరోపించారు. పేద, సామాన్య, మధ్య తరగతి విద్యార్థిలోకానికి నేటి చదువులు అందని ద్రాక్షలా మార్చుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూల చట్టాలను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతి రేక విధానాలపై జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాటాం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్, నవీన్, మోహన్, చరణ్, వెంకన్న, బాలు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా సమ్మీగౌడ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని పేదల కుటుంబాలకు పెద్ద దిక్కుగా మారుతున్నారు బీఆర్ఎస్ మండల నాయకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్. సోమవారం కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా పులుసాని వీరమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గత నెల మృతి చెందింది. వారికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. వీరి కుటుంబ పరిస్థితిని ఉప్పరపల్లి గ్రామ నాయకులు చాగంటి రాములు, ఎల్ఐసీ పోలెపాక ఉప్పలయ్యలు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు సమాచారం ఇవ్వగా ఆగ్రామ ఇంచార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య,మాజీ సర్పంచ్ రామోజు మహేశ్వర చారి, రైత సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్‌తో కలిసి పులుసాని వీరమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటా బియ్యం, 2,500 నగదు ఆర్థిక సహాయం చేసి ఆమె కొడుకు భవిష్యత్తు చదువులకు పూర్తి ఆర్థిక సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల యాకరాజ్యం,శాగంటి రాములు, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బండారు గోపీనాథ్,మోడెం రాజు గౌడ్,గొట్టం సుభాష్, పరికిపండ్ల అశోక్, నాగేల్లి దాసు, అశోక్ మార్కెట్, సోమ మధు, వీరబోయిన సుమన్, మంచాల వీరన్న, బండారు వెంకన్న, గుడాల రవి, సత్యనారాయణ, కంచ శ్రీనివాస్,రాజబోయిన మురలి,చాగంటి శ్రీనివాస్, రాజబోయిన నరేష్,మంచాల కుమారస్వామి, మెండే శరత్ యాదవ్,పబ్బతి సారంగం, కారోబార్ కట్టయ్య, మంద రవి,అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలంలోని పోలేపల్లి గ్రామానికి 1.90 కోట్ల రూపాయల నిధులతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడాన్ని హర్షిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ శివారులో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామ సర్పంచ్ పందుల యాకయ్యతో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో ఈ పరిసర ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య పరిష్కారం కావడంతోపాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు.డిమాండ్‌కు తగినట్లుగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడు నెలల్లోగా సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోని తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల కో-ఆప్షన్ సభ్యులు అంకూస్, ఉపసర్పంచ్ గజ్జిరాజు, గ్రామ అధ్యక్షుడు యాకన్న, మాజీ సర్పంచ్ రవి, నాయకులు పెదగాని రామ్మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ సోమన్న, భాస్కర్, పందుల రవీందర్, పందుల మహేష్, కొండ రామస్వామి, సోమలింగం, సైదులు, వెంకట సోములు, గుగులోతు వెంకన్న, ధరావత్ పాండు పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



అంతర్గత రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులు 60 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, 17 లక్షల రూపాయలతో చేపట్టనున్న మురుగు కాలువల నిర్మాణ పనులకు సోమవారం ఎంపీపీ, జెడ్పీటీసీలు శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, గ్రామ సర్పంచ్ పందుల యాకయ్యతో కలిసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో మట్టి రోడ్లతో ప్రజలు నరకయాతన పడేవారని, సమస్యను పట్టించుకునే నాథుడే ఉండేవాడు కాదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేసిందని, ప్రతి పల్లెలో అంతర్గత రహదారులను ఏర్పాటు చేస్తుందన్నారు. మంత్రి దయాకర్‌రావు సహకారం మండలంలోని అన్ని గ్రామాల్లోని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి మంత్రి దయాకర్ రావు కృషి చేయడం వల్లే కేంద్రం అందించే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలు గ్రామాలను వరించాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు అంకూస్, ఉప సర్పంచ్ గజ్జిరాజు, గ్రామ అధ్యక్షుడు యాకన్న, మాజీ సర్పంచ్ రవి, నాయకులు పెదగాని రామ్మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ సోమన్న, భాస్కర్, పందుల రవీందర్, పందుల మహేష్, కొండ రామస్వామి, సోమలింగం, సైదులు, వెంకట సోములు, గుగులోతు వెంకన్న, ధరావత్ పాండు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం వద్ద పోలీసు భద్రత

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో పదవ తరగతి పరీక్షల కేంద్రం వద్ద సోమవారం ఏసిపి స్టేషన్‌ఘనపూర్ రఘుచందర్ సందర్శించి పరిశీలించారు. పరీక్ష కేంద్రాలు సమీపంలో జిరాక్స్, నెట్ సెంటర్ మూసి వేయాలని ఆదేశించారు. పేపర్ లీకేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షల సరళి పర్యవేక్షణ చేశారు. వీరి వెంట సిఐ సంతోష్, ఎస్ఐ ప్రవీణ్ ఉన్నారు.



ప్రజావాణి ధరఖాస్తులకు తక్షణ పరిష్కారం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ధరఖాస్తులకు వెంటనే పరిష్కారం చేయాలని, లేని పక్షంలో బాధితులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.తన భూమిని ఇతరులు అక్రమంగా పట్టా చేయించుకొని పట్టాదారు పాసుపుస్తకాలు పొందారని, వెంటనే తనకు న్యాయం చేయాలని పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన దండెబోయిన కుమార్ ఫిర్యాదు చేశారు. 1995లో తాను కొనుగోలు చేసిన భూమిలో ఇప్పటి వరకు తానే కబ్జాలో ఉన్నానని, సదరు భూమిని ధరణిలో నమోదు చేసి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయాలని లింగాలఘణపురం మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన కడుదూరి వెంకటయ్య ధరఖాస్తు చేసుకున్నారు. పట్టణంలోని జిఎంఆర్ కాలనీలో 50 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని గోడ నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని గోడనిర్మాణం పనులను ఆపించాలని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. తన పేరిట ఉన్న 4 ఎకరాల భూమిని కొడుకు, కోడలు అక్రమంగా పట్టా చేయించుకున్నారని, వృద్ధాప్యంలో అనారోగ్యానికి గురి కాగా పట్టించుకోవడ లేదని, తన కొడుకు, కోడలుతో మాట్లాడి తనకు, తన భార్య వైద్యానికి, పోషణకు డబ్బులు ఇప్పించాలని రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన పి.వెంకట్‌రెడ్డి అధికారులకు విన్నవించుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు అంత్యోదయ రేషన్‌కార్డు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ లింగాలఘణపురం మండలం నాగారం గ్రామానికి చెందిన పిట్టల వెంకట వీర మల్లయ్య ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ శాఖకు వచ్చిన 44 ధరఖాస్తులతో కలుపుకొని మొత్తం 62 విజ్ఞప్తులు ప్రజావాణిలో వచ్చినట్లు, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్‌డిఎ పిడి రాంరెడ్డి, ఎస్సీ డిసిఎల్ ఎస్.సి. వేణుమాదవ్, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, డిపిఒ రంగాచారి, జెడ్పీసిఇఒ వసంత, మున్సిపల్ కమిషనర్ రజిత, ఆర్టీసి డిఎం జోత్స్న, సిపిఒ ఇస్మాయిల్, కలెక్టరేట్ పరిపాలనాధికారి మన్సూరి, ఎస్సీ కార్పోరేషన్ ఈ డి వెంకన్న, కోర్నెలియస్, బిసి కార్పోరేషన్ ఈ.డి. రవీందర్, డిడబ్ల్యుఒ జయంతి, ఉద్యానవన శాఖ అధికారి లత, జనగామ తహశీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.

ఏజెన్సీల్లో హాత్ సే హాత్ జోడోయాత్ర

నవతెలంగాణ-గూడూరు



మండలంలో అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామమైన దొరవారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామం నుండి హత్ సే హాత్ జోడోయాత్ర సోమవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు హాత్ సే హాత్ జొడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ నియోజకవర్గ గూడూరు మండలంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని మట్టేవాడ శివారు దొరవారి తిమ్మాపురంలో ఆంజనేయుడిని దర్శించుకొని యాత్ర మొదలుపెట్టడం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ పాల్గొని, ఇక్కడ నివసిస్తున్న ఆదివాసులు 24 కుటుంబాల సమస్యలను గడప గడపకు తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ వారు గత 150 సంవత్సరాల నుండి నివాసిస్తున్నామని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మాకు భూములు పట్టచేయించి, డ్యామ్, కరెంట్, మట్టి రోడ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.కానీ ఇప్పటి కేసీఆర్ ప్రభుత్వం మా భూములను బలవంతంగా గుంజుకోవాలని,అధికారుల ద్వారా భయభ్రాంతులకు గురి చేసి,ప్రయత్నాలు చేసి ఒక నెల వరకు కరెంట్ ను కట్ చేసారని,అనేక సమస్యలను బలరాం నాయక్ ముందు వారి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ దొరవారి తిమ్మాపురం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అక్కడ ఒక్కటే బోర్ ఉండడం వల్ల ఎండాకాలం వస్తే తీవ్ర ఇబ్బందులు పడతారని, తక్షణమే వారికి ఇంకోటి బోర్ వేయించాలని, కాంగ్రెస్ పార్టీ దానికి పైసలు కడ్తామని గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదేశించారు. 6 నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ యాత్రలో ఏఐసీసీ ఆదివాసీ వైస్ చైర్మన్ తేజవాత్ బెల్లయ్యనాయక్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నునవత్ రమేష్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మహబూబాబాద్ మండల మహిళ అధ్యక్షురాలు స్వర్ణలత, విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రసమల్ల యాకయ్య, తండాయాకాంబరం, ముత్యం రవి, ఎలికట్టే వెంకన్న,వాసం వీరస్వామి,దోమ సతీష్,సురశ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జనను నివారిద్దాం : ఎంపీపీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించాలని, దానిపై అన్ని గ్రామాల్లో మరింత కృషి జరగాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో స్వచ్ఛభారత్ ఫేజ్-2లో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని,బహిరంగ మల విసర్జన రహిత (ఓపెన్ డెఫకేషన్ ఫ్రీ) రాష్ట్రాలలో ఔత్సాహిక అభివృద్ధి మోడల్‌గా తెలంగాణ ఉందని గుర్తు చేశారు. అన్ని గ్రామాల్లోప్రతి ఇంటికి ఒక మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు.దీని కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రజలను ప్రోత్సహిస్తుందన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన రహిత రాష్ట్రంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందన్నారు.ఇంకా ఎక్కడైనా బహిరంగ మలమూత్ర విసర్జన పరిస్థితులు ఉంటే, వెంటనే రూపుమాపాలన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. బహిరంగ మల మూత్ర విసర్జన నివారణ కోసం కృషి చేస్తున్న గ్రామ పంచాయతీలకు పురస్కారాలు అందుతున్నాయని గుర్తు చేశారు.సీఎం కేసిఆర్ దిశా నిర్దేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన పల్లె ప్రగతి వంటి పథకాల వల్లనే మన పల్లెలు ఆదర్శంగా మారాయని అన్నారు.పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేపడుతూనే నిరంతరం పారిశుధ్య పనులు చేయడం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు, అభినందనలు వస్తున్నాయని అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం సీఎం కేసిఆర్ పటిష్ఠమైన నాయకత్వ పరిపాలనలో సాధిస్తున్న అద్భుత ప్రగతికి నిదర్శనమని అన్నారు.సీఎం కేసీఆర్ ప్రారంభించిన పల్లెప్రగతి సత్ఫలితాలిస్తున్నదని, ఉద్యమ తరహాలో పల్లెల రూపురేఖలను మార్చడంతో పరిశుభ్రంగా మారాయన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులకు అదనంగా రాష్ట్రం నిధులు కేటాయిస్తూ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రతి గ్రామానికి ట్యాంకర్,వ్యర్థాల తరలింపునకు ట్రాక్టర్, ట్రాలీ మంజూరు చేసింది. డంపింగ్‌యార్డు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాల నిర్మాణం, మల్టీలేయర్ అవెన్యూ ప్లాంటేషన్, రైతు వేదికలు, సీసీ రోడ్లు, ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుతోపాటు మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తున్నారన్నారు. హరితహారంతో రాష్ట్రమంతా పచ్చదనం పరిఢవిల్లుతున్నదన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సింగారపుకుమార్,ఎంపీఓ గౌస్, ఏపీవో పార్థసారథి, అంబుడ్స్‌మెన్ బి.ఆదాము, డీఆర్‌డీఏ ప్రతినిధులు పి.శ్రావణ్, సిహెచ్.రవికుమార్ సర్పంచ్లు,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్స్,పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ సంకల్పం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల



మహిళా సాధికారతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య భవనంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేయడంతో పాటు వారికి శిక్షణ అందించిన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలని సంకల్పంతోనే ప్రభుత్వం ఉచితంగా కుట్టుమిషన్ ఇవ్వడంతో పాటు వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి పని కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. దీనిద్వారా వారికి జీవనోపాధి లభించడంతోపాటు వాళ్ల కుటుంబం ఆర్థికంగా ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, జెడ్పిటిసి సత్యమ్మ, ఎంపీపీ జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ,స్థానిక సర్పంచ్ మధుసూదన్, ఎంపీటీసీ విజయలక్ష్మి, కలెక్టర్ శివలింగయ్య, డిఆర్డిఏ అధికారులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే విజయ డైరీ లక్ష్యం

విజయ డైరీ డిడి ధనరాజ్

నవతెలంగాణ-జనగామ

పాడి రైతులసంక్షేమమే విజయడైరీ లక్ష్యం అని విజయ డైరీ డిడి జి.ధనరాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో పాడి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్‌బీఐ వారి ద్వారా ముద్ర లోన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. ఈ సందర్భంగా డిడి ధనరాజ్ మాట్లాడుతూ పాడి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం విజయ డైరీ ద్వారా అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లీటరు పాల సరఫరాకు 4 రూపాయల చొప్పున అదనపు ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. రైతులకు పశుగ్రాశం విత్తనాలపై 50 శాతం, మినరల్ మిక్సర్‌కు 50 శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా కొనుగోలు చేసిన పశువులకు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తారన్నారు.ప్రభుత్వం విజయ డైరీ ద్వారా పాడి రైతులకు అందించు సబ్సిడీలను సద్వినియోగం చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాడి రైతుల చైర్మన్ సోమిరెడ్డి, పాలశీతాశీకరణ కేంద్రం మేనేజర్స్ హరిక్రిష్ణ, లింగారెడ్డి, లక్ష్మీ, సుపర్వైసర్ లు వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, హనుమంతు వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజావాణి (గ్రీవెన్స్)ను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ చందా నరేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పౌరులందరూ మీ మీ సమస్యల పైన ప్రతి సోమవారం అర్జీలను దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సీపీఎం మండల కార్యదర్శి పెరుమాళ్ల తిలక్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించేందుకు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తిరుమల తిలక్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రాన్ని తహసిల్దార్ యోగేశ్వరరావుకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 31 సర్వే నెంబర్లు గత 20 సంవత్సరాల క్రితమే నిరుపేదల కోసం ఎర్రజెండాలను పాతి గుడిసెలు వేశామన్నారు. అట్టి భూమిని పేదలకు కేటాయించకుండా రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టా ఓ ప్రైవేటు వ్యక్తికి చేశారని ఆరోపించారు. అక్రమ పట్టా చేసిన దాన్ని రద్దుపరిచి అట్టి భూమిని ప్రభుత్వమే స్వాధీన పరుచుకొని ఇల్లు లేని నిరుపేదలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. అలాగే అక్రమంగా పట్టా చేసిన అధికారిని తక్షణమే సస్పెండ్ చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, బొల్లం ఎల్లయ్య, యాకయ్య, పెరుమాళ్ళ పుల్లయ్య, ఉప్పలయ్య, కొమురయ్య, బిక్షపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి : సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలంలోని లక్ష్మా తండా పరిధిలో ఉన్న రేకుల తండాకు తారు రోడ్డు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి బృందం రేకులతండా రోడ్డును పరిశీలించి స్థానిక సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకు నిర్మించినప్పటికీ ప్రారంభించలేదని, ప్రజలకు ఉపయోగకరంగా లేదని అన్నారు. నీటిపైపు పగిలిపోయి రోడ్డు మీద బురద అవుతున్న గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు అన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, స్థానిక ప్రజలు గుగులోతు రవి గుగులోతు లచ్చు, బానోత్ శంకర్, జాటోత్ రమేష్, రంగ్య, వీరన్న, సురేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



ఏఐకేఎంఎస్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో ఆలేరు పట్టణంలో జరగబోతున్న సందర్భంగా ఆ మహాసభల పోస్టర్లను ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య సోమవారం మండల పరిధిలోని పందిపంపులలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వలన పంట నష్టం జరిగి 20 రోజులు గడుస్తున్నా ఎకరానికి 10వేల రూపాయల నష్టపరిహారం ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి మాటలు నేటికీ అమలు కాలేదని, పైరవీకారులు దళారులు నష్టపరిహారం సొమ్మును కాజేసేందుకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తూ కనీసం ఇప్పటివరకు సర్వే నిర్వహించలేదని ఆయన అన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కూలీలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ కూలీలకు సమగ్రవేతనచట్టం లేదని వారికి ఎలాంటి సౌకర్యాలు సదుపాయాలు ప్రభుత్వం నుండి అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో అర్థాకలితో జీవిస్తున్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆయన అన్నారు. ఆలేరులో జరగబోయే సభలను వ్యవసాయ కూలీల రైతుల స్థితిగతుల పై చర్చించనున్నామని ఈ సభలలో ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, కన్నెగంటి రవి, ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ తదితరులు హాజరవుతారని, వ్యవసాయంగ పరిస్థితి పై సమగ్రంగా సభలలో చర్చించనున్నామని ఆయన అన్నారు.ఈసభలను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ఉపాధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, సనప రాంబాబు, మాళోత్ గంగులు, ఈశ్వరమ్మ ముక్తి రాములమ్మ, వాగబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : కమలాకర్



నవతెలంగాణ-చిన్నగూడూరు

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేద్దామని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలను సారంగా డోర్నకల్ నియోజకవర్గంలో జాటోత్ రామచంద్రనాయక్, మాలోత్ నెహ్రు నాయక్ ఎవరికి బి-ఫామ్ వచ్చిన వారినే గెలిపించే విధంగా కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యతతో కష్టపడతామన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడయాత్ర ఆధారాణను చూసి ప్రధానమంత్రి మోడీ జీర్ణించుకోలేక రాహుల్ గాంధీ పై అనేక అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తూ పార్లమెంటుకు రాకుండా అన అర్హతవేటు వేయడం పిరికిపంద చర్య అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు పేపర్ లీకేజీలతో డ్రామాలాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఆయన కుమారుడు అనేక అక్రమ అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బిక్కు నాయక్, ఆదామ్, బోడ శ్రీను, రాజు, భద్రు, కోటి, ఉపేందర్, నాగేష్, శ్రీధర్, వెంకన్న, సోమన్న, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ



రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలను వెంటనే విడుదల చేయాలని పీవైఎల్ జిల్లా కోశాధికారి ల్యాదెల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఓటాయి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని కోరుతూ పివైఎల్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రవితేజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది చేసిన కృషిఫలితంగానే దేశవ్యాప్తంగా ఉత్తమ అవార్డులు అందుకుంటున్నా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు కార్మిక వేతనాలు ఇవ్వడంలో పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ఆరోపించారు. అవార్డులు అధికారులకు కష్టాలు కార్మికులకా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చింత సంజీవ, చింత వెంకన్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



పురపాలికలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఒకటో వార్డ్ నందు పగిలిన మంచి నీటి పైపులైన్‌కు మరమ్మతు చేపట్టారు.మరమ్మతు పనులను కమిషనర్ పరిశీలించారు. గత కొద్ది రోజులుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పురపాలిక పరిధిలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని, త్రాగునీటి పథకాలకు కరెంట్ సరఫరా తొలగించకుండా చూస్తామన్నారు.రానున్న మూడునెలల్లో వార్డుల వారీగాప్రణాళిక రూపొందించుకుని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో లీకేజీ అవుతున్న తాగునీటి పైపులైన్లను గుర్తించడం వాటికి తక్షణమే మరమ్మతులు చేయడంతో పాటు వాల్వ్ ద్వారా నీటి వృథాను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. వేసవిలో నీటిని పొదుపుగా వాడుకోగలిగితే పౌరులు నీటి కష్టాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. అనంతరం దుకాణాలలో షాపు లైసెన్సులను పరిశీలించారు. ఏప్రిల్ నుండి మరల షాప్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని షాప్ యజమాలకు సూచించారు. వార్డ్‌ల వారీగా ఏబీసీ సెంటర్‌కి కుక్కలను తరలిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, మహేందర్, కుమార్,యాకయ్య,పృధ్వి పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాలలో 5 లక్షలు, పట్టణ ప్రాంతాలలో 6 లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. అర్హులైన పేదలు అందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు ఈ.రాముకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలం లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి,డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని కారణంగా వైద్యం కోసం అనేక రకాలుగా పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కనీసం ఆరోగ్యశ్రీ కూడా వారికి వర్తించకుండా ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది పేద ప్రజలు రేషన్ కార్డు లేని కారణంగా రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న నిత్యావసర వస్తువులు అందక ఆకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే ప్రభుత్వ ఫలాలు వారికి అందకుండా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య పూల్ సింగ్, భీముడు, నీలా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికిచెందిన మంద చేరాలు తల్లి మంద కొమురమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంతంగి ఉపల్లయ్య, మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్యసీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు, వడ్లకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు పట్టాపురం వెంకట్రాజు గౌడ్, వడ్లకొండ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు వల్లందాసు చిన్న రంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







నేడు నీటి సరఫరా బంద్ : ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ దేశాయ్ పేట పరిధిలో మంగళవారం నీటి సరఫరా ఉండదని బల్దియా నీటి సరఫరా ఎస్ ఈ.ప్రవీణ్ చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశాయ్ పేట లేబర్ అడ్డా 80 ఫీట్ల రోడ్ ప్రాంతం లో ప్రధాన పైప్ లైన్1000 ఎం.ఎం. డయా పైప్ లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున మంగళవారం ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, ఎస్ఆర్‌టి, చార్‌బౌళి, కాశీబుగ్గ, ఏనుమాముల, ముచ్చర్ల, ఐ-హాస్పిటల్, మట్టే వాడ, గోవింద రాజుల గుట్ట, వరంగల్ చౌరస్తా,కొత్తపేట, మొగిలిచర్ల, ధర్మారం, పైడిపల్లి, ఆరేపల్లి, కీర్తి నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, నగర ప్రజలు సహకరించాలన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద కొనసాగుతున్న భద్రత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని చెన్నారావుపేట జెడ్‌పిఎస్‌హెచ్ హైస్కూల్, అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద భారీ పటిష్ట భద్రత నడుమ పరీక్షలు కొనసాగుతున్నాయి, ఇటీవల పలుచోట్ల పదో తరగతి పరీక్ష పేపరు లీక్అయిన విషయం తెలిసిందే, కాగా సంబంధిత బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది, ఈ క్రమంలో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ సిబ్బంది, పోలీసు బలగాల ఆధ్వర్యంలో భారీ ప్రతిష్ట బందోబస్తు చేపట్టిన పరీక్ష కేంద్రాలలో తహసిల్దార్ బన్సీలాల్, ఎస్సై తోట మహేందర్‌లతో నిఘా ఏర్పాటు చేశారు.

ముఖ్యంగాగతంలో ఎన్నడు లేని విధంగా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు అధికారులు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రహదారులను మూసివేసి ప్రశాంత వాతావరణంలో విద్యార్థుల పరీక్షలు కొనసాగాలని అధికారులు పేర్కొన్నారు.

జీఎస్ఆర్‌పై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట



టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు మండల పరిధిలోని గ్రామాలలో చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలుచేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జి ఎస్ ఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యేకు తన తాతల నుండి వారసత్వంగా వందలాది ఎకరాల భూములు, వ్యాపారాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఒక్క ఎకరం భూమి ఉన్న సత్యనారాయణ రావు ఈనాడు ఎన్నికోట్లకు పడగాలెత్తాడని, ఎన్ని అవినీతి అక్రమాలకు, బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డాడో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, ఆకుతోట రాజేష్, రఘుసాల సంజీవరావు, ఉప సర్పంచ్ సుమన్, నాయకులు సమ్మిరెడ్డి, రాజేందర్, మోహన్, పాపయ్య శివ, రమేష్, కరుణాకర్, మచ్చయ్య అశోక్, తదితరులు పాల్గొన్నారు

అడ్వకేడ్ వంగల పూర్ణను కలిసిన రాజేష్ కన్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ హై కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోశాధికారిగా పోటీచేసి భారీ మెజారిటీతో విజయం సాధించిన వంగల పూర్ణ గంగపుత్ర, తెలంగాణ హై కోర్ట్ లోని తన కార్యాలయములో తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి లు సురభి జీరమేష్ బాబు ఆదేశానుసారం ఉదయం 10 గంటలకు వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ గారు పిలుపునివ్వగా హన్మకొండ పోలీసులు 10వ డివిజన్ యూత్ అధ్యక్షుడు బక్కి అఖిల్, 4వ డివిజన్ అధ్యక్షుడు సంజయ్, కొల్లూరీ సాయిరాజ్, సాంబరాజు, హర్షవర్ధన్, గణపాక అలెగ్జాండర్, అస్లాంలను ముందస్తు అరెస్టు చేసి హన్మకొండ పోలీసు స్టేషన్ కు తరలించారు.

విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



నవతెలంగాణ-ధర్మసాగర్

ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆస్నాల శ్రీనివాస్ అభినందించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ ఇతివృత్తంతో పంజాబ్ రాష్ట్రం పాటియాల లో నిర్వహిస్తున్న జాతీయ శిబిరానికి తెలంగాణ నుండి ఎంపికయ్యారు. కళాశాల యన్‌సిసి విద్యార్థులు వల్లెపు మహేశ్వరి, జి.హరికృష్ణలు సాంస్కృతిక విభాగములో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెఫ్టినెంట్ గణేష్ ,జ్యోతి ,రాములు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

నవతెలంగాణ-దుగ్గొండి

మండల కేంద్రంతో పాటు మండలంలోని మల్లంపల్లి పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారిని డి. వాసంతి సోమవారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, సౌకర్యాలు, విద్యార్థుల హాజరు శాతంను పరిశీలించారు. మాల్‌ప్రాక్టీస్ జరగకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని పరీక్ష నిర్వాహకులకు సూచించారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

పూర్తిస్థాయిలో హాజరుకాని ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సంగెం

మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కందగట్ల కళావతి అధ్యక్షతన సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సాదాసీదాగా జరిగింది.పూర్తి స్థాయిలో ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. ఈ సమావేశంలో ఎంపీపీ వ్యవసాయ శాఖ అధికారులను అకాల వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం గురించి అడిగి తెలుసుకొని పరిహారం అందించుట గురించి పలు సూచనలు చేశారు. రాబోవు వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలను చేపట్టి,ఆయా గ్రామాల్లో సర్పంచులు,కార్యదర్శులు ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. మహిళా సంఘాల వడ్డీ రాయితీపై సమాచారాన్ని తెలుసుకొని వెంటనే మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ అందించాలన్నారు.ఉద్యానవన, పట్టు పురుగుల,మత్స్యశాఖ అంశముల గురించి సమీక్షించారు.అధికారులను ప్రశ్నలు అడిగి తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.రాబోవు సర్వసభ్య సమావేశమునకు అందరు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. మండల అధికారుల సమన్వయంతో, ప్రజా ప్రతినిధులు మండల పురోగతి అభివద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ కొమురయ్య, తహశీల్దార్ రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్లనరహరి, సంఘం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ,ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు,వివిధ శాఖల మండలస్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



వైద్యం వికటించి బాలుడి మృతి

మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన

ఆసుపత్రి ముందు...రహదారిపై ధర్నా రాస్తారోకో







నవతెలంగాణ-హసన్‌పర్తి

వైద్యో నారాయణో హరి అన్నారు మన పూర్వీకులు. వైద్యులు దైవంతో సమానమని మన పూర్వీకులు చెప్పినప్పటికి వైద్యులదుశ్చర్యలతో బాధితుల ప్రాణాల మీదకు వస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శిక్షణపొందిన అర్హులైన వైద్యులే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం నిర్వహించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్య నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొంది పరీక్షలు రాసి అర్హత పొందిన వైద్యులు మాత్రమే ఆసుపత్రులను నిర్వహించి ప్రజలకు వైద్యం చేయాలి. అలాంటిది ధనార్జనే ధ్యేయంగా కొంతమంది వైద్యాన్ని వ్యాపారం చేస్తూ ఆర్ఎంపీలు, పీఎంపీలు, బీఏఎంఎస్‌లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నిర్వహిస్తూ ఆ ఆసుపత్రులలోనే మందుల షాపులు నిర్వహింస్తూ ప్రజల రక్తాన్ని జలగలా పీల్చడమే కాకుండా ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి ఘటనే సోమవారం హసన్‌పర్తిలో వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం ప్రకారం... మండల కేంద్రానికి చెందిన మీసరగొండ సత్యనారాయణ కుమారుడు అవినాష్ (13) మామునూరు మహాత్మా జ్యోతిబాపూలే బాలురగురుకులపాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. గతవారం రోజులుగా వసతి గృహంలోనే కడుపునొప్పితో బాధపడుతూ ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం అవినాష్ తన తల్లిదండ్రులకు సమాచారం అందించి ఇంటికి వెళ్లేందుకు అనుమతి కోసం ప్రయత్నించాడు. కానీ గురుకుల పాఠశాల సిబ్బంది పరీక్షలు ఉన్నాయంటూ అవినాష్‌ను ఇంటికి తీసుకెళ్లేందుకు అంగీకరించలేదు. పరిస్థితి విషమించడంతో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం సెలవుదినం కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులకు అనుమతించారు. దీంతో తల్లిదండ్రులు బాలుడిని ఇంటికి తీసుకువచ్చి తమ పనిలో పడ్డారు. ఆదివారం రాత్రి సమయంలో బాలుడికి తీవ్ర కడుపునొప్పి రావడంతో స్థానిక వైద్యుడు సముద్రాల శంకర్‌ను ఆశ్రయించి వైద్యం చేయించారు. అయితే రాత్రి కావడంతో సంబంధిత డాక్టర్ వైద్యంచేసి పెనార్గాన్ ఇంజక్షన్‌తో పాటు మరో రెండు ఇంజక్షన్‌లు వేసినట్లు బాలుడి తండ్రి సత్యనారాయణ తెలిపారు. దీంతోనే పరిస్థితి విషమించడంతో స్వయంగా వైద్యుడు సముద్రాల శంకర్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి వెంటనే ఎంజీ ఎంకి తీసుకెళ్లాలని ఆదేశించగా ఎంజీఎం గేటు వరకు వెళ్లేవరకే తనకుమారుడు వైద్యం వికటించి మృతి చెందినట్లు సత్యనారాయణ బోరున విలపించారు.

ఆసుపత్రి ముందు ధర్నా రాస్తారోకో

తన కుమారుడు అవినాష్ డాక్టర్ సముద్రాల శంకర్ వైద్యం వికటించే మృతి చెందాడని తనకు జరిగిన అన్యాయం ఇంకే తల్లిదండ్రికి జరగకూడ దంటూ ఆదివారం తన కుమారుడి మృతదేహంతో ఆసుపత్రి ముందు, కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న డాక్టర్‌లపై జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ చేసి ఇలాంటి వైద్యులను చట్టపరంగాశిక్షించాలని మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన వైద్యుడు డాక్టర్ సముద్రాల శంకర్ గ్రామం నుంచి పరారుకాగా స్థానిక ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ ఆందోళనను విరమించారు.

వైద్యుడిపై కేసు నమోదు

వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన విషయంపై బాలుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రుల నిర్వహణ, మెడికల్ షాపుల నిర్వహణపై సంబంధిత జిల్లా వైద్యాధికారుల నివేదిక ఆధారంగా సంబంధిత వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. వైద్యం ప్రజల ప్రాణరక్షణ కోసమే కాని ప్రజల ప్రాణాలకు హానికలిగేలా ఉండకూడదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోస్టుమార్టం రిపోర్టు నివేదిక ఆదారంగా వైద్యుడి తప్పిదం ఉంటే అతిడికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

రూ.12వేలు...17 తులాల వెండి అపహరణ

వేళి ముద్రలు సేకరించిన క్లూస్ టీం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. రూ.12వేల నగదు, 17 తులాలవెండి అభరణాలు అపహరణకు గురైనట్లు బాదితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్, బాదితుడి కథనం ప్రకారం హసన్‌పర్తి నారాయణ కళా మందిర్ సమీపంలోని ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీత అచ్చ సుదర్శన్ గత కొంత కాలంగా కుమారుడు కోమలో ఉండడంతో ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోనే ఉంటున్నారు. విషయం తెలిసిన గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న నగదు రూ.12వేలతోపాటు 17 తులాల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు కుటుంబసభ్యులు గుర్తించారు. విషయం తెలిసిన చుట్టుపక్కల వారు ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని 100 డయల్ చేసి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ ఫింగర్ ప్రింట్ క్లూస్ టీంను రంగంలోకిదించి ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా ఫింగర్ ప్రింటర్ ఎస్సై దేవేందర్‌మాట్లాడుతూ చోరీ జరిగిన ప్రదేశంలో ఫింగర్ ప్రింట్ సేకరించామని త్వరలోనే నిందితుల ను గుర్తించి చోరీసొత్తును పట్టుకుంటామని తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన వెంట క్లూస్ టీం కానిస్టేబుల్ సురేష్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్, బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ నాగరాజు ఉన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి : కోదండరామ్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఈనెల 18న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా ను విజయవంతం చేయాలని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండ రాం, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ జిల్లా, జిల్లా నాయకులు అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ దీన్ని బట్టి చుస్తే నిరుద్యోగతీవ్రత ఏవిధంగా ఉందొ తెలుస్తుంది. మన సమజ్జంలో ఉద్యావుగామనేది కేవలం ఆర్థిక అవసరం కాదు అది సంమజక మార్పుకు కావాల్సిన చోదక శక్తిగా గ్రహించాలి.దానికి కోసమే కాదా కోట్లా డింది ఆంధ్ర పాలకులు మనకు ఉద్యోగాలు రాకుం డా అడ్డు పడుతున్నరనే క దా కోట్లాది సాధించు కున్నాం తెలంగాణాను ఈరోజు ఎంతమంది వి ద్యార్థులు తమ ప్రాణాలు పోగొట్టుకున్నా రు. బిస్వా ల్ కమిటి ఎం చెప్పిందంటే ఉద్యోగుల మీద పని భా రం చాలా పెరుగుతు న్నది ఉద్యోగాలు పెంచాలని ప్రతిసంవస్సరం ఒక క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఇప్పటి వరకు మూడు లక్షల చిల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. నిపుణులైన వారి ఆధ్వర్యంలో పరీక్షలు సక్రమంగా జరపాలి ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18 న హైదరాబాద్ లో నిరుద్యోగ నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదామన్నారు.

హన్మ కొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను మరియు ప్రతి అంశాన్ని కూడా ప్రతిపక్ష పార్టిలు ముందుకు తీసుకు వెళదాం అంటే ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ లు, గహ గహ నిర్బంధాలు చేపడుతూ లేదా లాండ్ ఆర్డర్ సమస్య ఉందని ఇలా అనేకరకాలుగా హింసాత్మక మైనటు వంటి చర్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది.ఈ రోజు ప్రతిపక్షపార్టీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్బందిస్తోంది. మొన్న జరిగిన ప్రశ్నా పత్రాల లీక్ లను ప్రభుత్వం ఏం జరగలేదు అన్నట్టుగా ఎవరో ఇద్దరి ముగ్గురిని చూపెట్టి చేతులు దులుపుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి. సిరిసిల్ల రాజయ్య, సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు మంద శంకరయ్య, నాగేశ్వర్ రావు, మహబూబ్ ఖాన్, మండల వెంకన్న, డాక్టర్ విజయ్, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి నరసింహా రావు, టీజేఏసీ నాయకులూ శ్రీనివాస్, బీఎస్పీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కన్నం సునీలు ,అఖిల భారత రైతు సంఘం నాయకులూ మొగిలి ప్రతాప్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద శ్యాం, సబ్యులు ధనరాజ్, పి డి ఎస్ యు వరంగల్ అధ్యక్షులు రంజిత్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు వేణుగోపాల్. సిపిఐ ఎంఎల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

మహనీయులను స్మరించుకోవాలని విగ్రహాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ జెడ్పీటీసీ బొడ్డు వాసుదేవ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మహనీయుల విగ్రహాల కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు,గ్రామ ముఖ్యలు, మహనీయుల కమిటీ సభ్యులచే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే జయం తిని పురస్కరించుకొని జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విగ్రహ కమిటీ సభ్యులను, ప్రజాప్రతినిధులను,రాజకీయ పార్టీలనేతలను, విద్యార్థులను, యువజనలను,మహిళా ఉద్యోగులను, విశ్రాంత ఉద్యోగులను,మండల గ్రామ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో కొల్లిపాక రమేష్, నిమ్మ సుదర్శన్ రెడ్డి,రావుల వెంకట్ రెడ్డి, గుర్రపు ప్రసాద్, బొడ్డు లెనిన్,బొడ్డు సుశీల్ కుమార్,మాచర్ల రవీందర్,నాగవల్లి యుగంధర్,బొడ్డు భరత్,పుట్ట నవీన్,బొడ్డు కరియప్ప,కొట్టే భాస్కర్, బొడ్డు రవీందర్,బొడ్డు సురేష్,గంగారపు శ్రీనివాస్,బొడ్డు శాంతి సాగర్,పోలుమారి గోపాల్,బొడ్డు ప్రదీప్,ఇసంపల్లి రమేష్ పాల్గొన్నారు.

రైలు నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట

రైలు నుండి జారిపడి వ్యక్తి మతి చెందిన సంఘటన సోమవారం కాజీపేట జీఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జీఆర్పి ఎస్సై సిహెచ్.పరశురాములు తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ ఇప్పగూడ డౌన్ లైన్ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి మతదేహం లభ్యమైనట్లు తెలిపారు. 40 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి ఇప్పగూడ స్టేషన్ ఘన్పూర్ రైల్వే స్టేషన్ల మధ్య డౌన్లైన్లో గుర్తుతెలియని రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి బలమైన గాయాలై మృతి చెందినట్లు తెలిపారు. న్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చరీలో భద్రపరచడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పూర్తి వివరాల కొరకు 986633025 నీ సంప్రదించాలన్నారు.

నూతన బీటీ రోడ్డు పనులు ప్రారంభం

ఖానాపురం : మండల కేంద్రంలోని కొత్తిమాటు తండ గ్రామపంచాయతీ పరిధిలో నూతన బిటి రోడ్డు పనులు సర్పంచ్ గుగులోతు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళారపేట నుండి కొత్తిమాటు తండా చివరి పగడాల గుట్ట వరకు ఐటీడీఏ నిధుల ద్వారా రెండు లక్షల పదివేల రూపాయలు నిధులతో బీటీ రోడ్డు ప్రారంభించినట్లు తెలిపారు. నిధుల మంజూరికి కృషిచేసిన ఎంపీపీ ప్రకాష్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

నవతెలంగాణ-ఆత్మకూర్

క్షయ వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత అని టీ.బి సూపర్వైజర్లు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ అన్నారు.క్షయ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యత టీ.బి అంతం మనందరి పంతం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలో అక్కంపేట గ్రామంలో వీధుల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్లు మాట్లాడుతూ రెండువారాల నుండి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి క్షయ వ్యాధి,టిబి తో బాధపడుతున్న వారు వెంటనే ఆరోగ్య ఉప కేంద్రాలను సంప్రదించి తెమడ పరీక్ష చేయించుకోవాలని నిర్ధారణ జరిగితే డాక్టర్ పర్యవేక్షణలో పూర్తి మందులు వాడాలని సూచించారు.క్షయ వ్యాధిని 2025 కల్లా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ హంసాల్ రెడ్డి, శాంతి ప్రియ,పాఠశాల హెడ్మాస్టర్ రామచందర్,నర్సమ్మ,లోర, సరిత, ఆశవర్కర్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బల్దియాలో ప్రజావాణికి వినతుల వెల్లువ

నవతెలంగాణ-వరంగల్



సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం వివిధ విభాగాలకు చెందిన 41 ఫిర్యాదులలో టౌన్ ప్లానింగ్ విభాగము 21, ,పన్నుల విభాగం3, ,ఇంజనీరింగ్ విభాగం 9 , పబ్లిక్ హెల్త్ 4 ,వాటర్ సప్లయ్ 4 అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్,డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, ఎస్.ఈలు కృష్ణారావు,ప్రవీణ్ చంద్ర, సిహెచ్ఓ శ్రీనివాస రావు, బయలజీస్ట్ మాధవ రెడ్డి,డిఎఫ్ ఓ.శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, డిసిపి.ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

నవతెలంగాణ-రాయపర్తి



ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు అన్నారు. మండలంలోని తిర్మాలయపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నిర్మించగా 40 రోజుల తర్వాత నిర్వహించే తిరుగు పండుగను సోమవారం ఘనంగా నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రామస్తులు ఏకతాటిపై నిలిచి చరిత్రలో నిలిచిపోయే దేవాలయాన్ని, లక్ష్మీ నరసింహస్వామి విగ్రహాన్ని నిర్మించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం సంతోషకరమన్నారు. దైవభక్తితో చింత లేని జీవితాన్ని పొందవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఆలయాలు కనివిని ఎరుగనిరీతిలో అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు. మంత్రి ఎర్రబెల్లి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాలు పూర్వకలను సంతరించుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి, ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి భూమిక అతి ముఖ్యమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగు కుమార్, గ్రామ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, ముద్రబోయిన వెంకన్న, మైబ్‌రెడ్డి, గుడి యుగేందర్ రెడ్డి, వశపాక కుమారస్వామి, యాదగిరి, శేఖర్, నరసింహ రెడ్డి, సోమిరెడ్డి, ఎల్లగౌడ్, వశపాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవతెలంగాణ-చెన్నారావుపేట



కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాదే అని మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోరు వీరయ్య,చెవ్వ వెంకటేశ్వర్లు, చిట్టె రవి లు బిఆరెస్ పార్టీ కి రాజీనామ చేసి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సాయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ రాక్షసపాలన నుండి విముక్తి పొందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేద ప్రజల జీవితాలు బాగు పడతాయని నమ్మి కాంగ్రెస్ పార్టీలోకి చేరారన్నారు..యువకులకు, మహిళలకు,అన్ని వర్గాల ప్రజలకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని పార్టీలో చేరిన వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,సర్పంచులు కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దేన రమేష్,తప్పేట రమేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,అమ్మ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఒగ్లాపూర్‌లో కంటివెలుగు శిబిరం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఒగ్లాపూర్ లో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కాగితాల శంకర్, సర్పంచ్ సరోజనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండవసారి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.18 ఏళ్లకు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకొని లోపాలున్నవారికి మందులతోపాటు కంటిఅద్దాలను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజన, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ కెతిపెల్లి శ్రీధర్‌రెడ్డి ,వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, దాడి మల్లయ్య , గరిగేకష్ణమూర్తి, రాధాకష్ణ, అఖిల్ పాషా, గ్రామ కార్యదర్శి మనోహర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు,

మృతుడి కుటుంబాన్ని దొంతి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో సూర్యాపేట తండా గ్రామ పంచాయతీ మూడవ వార్డ్ సభ్యులు దారావత్ మైబు ఆదివారం ప్రమాదావషత్తు బావిలో పడి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దొంతిమాధవరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల అధ్యక్షులు గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,కార్యనిర్వాహక అధ్యక్షులు, సర్పంచులు సిద్ధేన రమేష్,తప్పేట రమేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరిష్,పురుషోత్తం సురేష్,జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు నాయక్,నాయకులు జోరు వీరియ్య,బిక్షపతి,ఉప సర్పంచ్ శోభన్, వార్డ్ సభ్యుడు సోంల,దేవేందర్,రఘు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకాని మాజీ డీసీసీబీ చైర్మన్ జంగారాఘ వరెడ్డి అన్నారు. హన్మకొండలోని ఇక్రియ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి అల్లాదయతో తెలంగాణ రాష్ట్రంతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. పవిత్రరంజాన్‌మాసంలో ముస్లిం సోదరులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, 62వ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీకార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్, స్టేట్ ఒబిసి సెల్ కోఆర్డినేటర్ చందుపట్ల ధనరాజ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్‌యాదవ్, హనుమకొండ జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, హనుమకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, కంటెస్టు కార్పొరేటర్ మండల సమ్మయ్య, సందెల విజయ్, వస్కుల శంకర్, రాజారపు స్వామి, డివిజన్ ఓబీసీ సెల్ డిపార్ట్మెంట్ బన్నీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్

నవతెలంగాణ-వరంగల్



విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్ అసోసియేషన్, గ్రెయిన్ మార్కెట్ ఏనుమాముల పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు చేత పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమంను నిర్వహించిన,అనంతరం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడేకు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీపాద సోమయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, వరంగల్ జిల్లా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, వరయోగుల సురేష్, సుధీర్ బాబు, సదానందం, వీరస్వామి, రామ్ మనోహర్, సారయ్య, సత్య నాథ్, క్రిష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

బహు నాయకత్వాలతో బహు పరాక్..?

కాంగ్రెస్‌లో కనిపించని ఐక్యత

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కాంగ్రెస్‌లో నియోజకవర్గాల్లో నెలకొన్న బహు నాయకత్వాలతో బహుపరాక్‌గా ఉండాలని అంటున్నారు. పార్టీలో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఐక్యత అనేది మచ్చుకు కూడా కనిపించడం లేదు. రాజకీయాలలో ఒకప్పుడు ప్రత్యేకమైన స్థానముందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నేడు అందుకు పూర్తి భిన్నమైన దిశలో ప్రయాణిస్తుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. జనగామ జిల్లా వ్యాప్తంగా పార్టీ పరిస్థితి కంచె లేని చేనులా తయారయ్యిందని, అధిష్టానం జోక్యం చేసుకొని చక్కదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏ నాయకత్వంలో పని చేయాలో, ఏ నాయకత్వం ఎన్ని రోజులుంటుందో తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు తప్పనిసరిగా ఐక్యతా రాగం ఆలపించాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక వెలుగు వెలిగిన విషయం విధితమే. నియోజకవర్గాల్లో బహు నాయకత్వాలతో సమన్వయం కొరవడిందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత రోజు రోజుకు పార్టీ తిరోగమనంలో పయనిస్తుంది. పార్టీ అధిష్టానం కానీ, స్థానిక నాయకత్వాలు కానీ పార్టీని పురోగమనం దిశ వైపు మరల్చేందుకు ఏ మాత్రం కృషి చేయడం లేదని తెలుస్తుంది. జిల్లాలో జనగామ నియోజకవర్గంతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలున్నాయి. దాదాపు మూడు నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి కార్యకర్తలు ఆశించిన స్థాయిలో మెరుగ్గాలేదు.ఎదుటి పక్షంలో ఉన్న లుకలుకలను ఆసరాగా చేసుకొని పుంజుకునే అవకాశమున్న చోటకూడా అటువంటి ప్రయత్నం చేయడం లేదని కార్యకర్తల ఆరోపణ. జనగామ జిల్లాలో పట్టణంతో పాటు మిగతా ప్రాంతాల్లో పార్టీకి బలమైన క్యాడరే ఉన్నప్పటికీ దానిని కాపాడుకునే నాయకత్వం కరువైందనే చెప్పాలి. జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో కూడా బహు నాయకత్వమే ఉంది.

జనగామ నియోజకవర్గంలో..

జనగామ నియోజకవర్గం నుండి 8 సార్లు పోటీ చేసి 4 పర్యాయాలు గెలిచి 3 దఫాలుగా మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలు నిన్న మొన్నటి వరకు నియోజకవర్గంలో మూడు వర్గాలుగా కొనసాగిన విషయం తెలిసిందే. అనూహ్యంగా జంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి వెళ్ళిపోయారు. ఆయన అనుచరులుగా పేరున్న నాయకులు ఇప్పుడు కొమ్మూరి వైపుకు వెళ్ళిపోయినట్లే. ఇప్పటికీ పొన్నాల, కొమ్మూరి వేరు వేరు వర్గాలుగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. పొన్నాల లక్ష్మయ్య ప్రత్యక్షంగా కార్యక్రమాల్లో పాల్గొనకపోయినా ఆయన వర్గం కొమ్మూరికి ధీటుగా హాత్ సే హాత్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాత్రం తామంతా ఒకటేనని, పొన్నాల వర్గం కూడా తన కోసమే పని చేస్తుందేమోననే భరోసాను వ్యక్తం చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఏకతాటిపైకి వస్తారనే ప్రచారం జరుగుతోంది.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అధికార పక్షంలో ఉన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాని, స్థానిక నాయకత్వాలు కాని పెద్దగా ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదని కార్యకర్తలు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ కూడా పిసిసి సభ్యులు సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ బొల్లపల్లి కృష్ణల ఆధ్వర్యంలో మూడు నాయకత్వాలు పని చేస్తున్నాయి. ముగ్గురు నాయకులు కూడా నియోజకవర్గంలో పర్యటిస్తూనే ఉన్నారు. పార్టీ కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకువెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తూనే ఉన్నారు. దొమ్మాటి సాంబయ్య పోలీస్ అధికారిగా పని చేస్తూ రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. డాక్టర్ బొల్లపల్లి కృష్ణ వైద్యునిగా ఈ ప్రాంతంలో సుపరిచితులే. సింగపురం ఇందిర కూడా కాంగ్రెస్ నాయకురాలిగా చాలా కాలంగా నియోజకవర్గంలో కింది స్థాయి నుండి పైస్థాయి వరకు అందరికి తెలిసిన వారే. ఇక్కడ నాయకులు వర్గాలను వీడితేనే ఆశించిన ఫలితాలు వస్తాయని కార్యకర్తలు చెబుతున్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలో ఐక్యత తప్పనిసరి...

జిల్లాలోని మూడు నియోజకవర్గాలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌ది ప్రత్యేక పరిస్థితి. గెలుపోటములు పక్కకు పెడితే ఇక్కడ కాంగ్రెస్ నాయకులు తప్పని సరిగా ఐక్యతారాగం వినిపించాల్సిందేనంటున్నారు. ఇక్కడ పోటీ చేసి ఓటమి పాలైన జిల్లా పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కుంటానంటూ వెళ్ళిపోయారు. ఇంత కాలం పాలకుర్తిలోని ఆయన అనుచరవర్గం కొత్త నాయకత్వం కోసం ఎదురు చూస్తుందని చెబుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేందుకు ఓ ఎన్‌ఆర్‌ఐ దిగుతున్నారనే ప్రచారం జరుగుతున్నా ఎంత వరకు నిజమనేది ఇప్పుడే చెప్పలేం. గతంలో ఒక సారి పోటీ చేసిన డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కూడా పాలకుర్తి నుండి పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సామాజికంగా తక్కడ తనకు ఉన్న ఓటు బ్యాంకును నమ్ముకొనే ఆయన రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగు తోంది. పాలకుర్తిలో కాంగ్రెస్ నాయకులు తప్పని సరిగా ఐక్యతా రాగం వినిపించాల్సిందే. కాంగ్రెస్ పార్టీకి జనగామ జిల్లాలో స్థిరమైన కార్యకర్తలు, బలమైన ద్వితీయ శ్రేణి నాయకులు పుష్కలంగా ఉన్నా వారందరిని సమన్వయం చేసి అధికార తీరాలకు తీసుకువెళ్ళేందుకు బహు నాయకత్వాలున్నాయి. బహు నాయకత్వాల మధ్య సమన్వయం కొరవడితే అసలు లక్ష్యానికే దెబ్బ తగిలే ప్రమాదముందని పరిశీలకులు చెబుతున్నారు. నాయకులు, పార్టీ అధిష్టానం ఏ విధంగా స్పందిస్తారోననే విషయాన్ని కాలానికే వదిలేయాలి.

రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న చిల్పూర్‌గుట్ట

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రెండో తిరుపతిగా చిల్పూర్‌గుట్ట బుగులు వెంకటేశ్వర దేవస్థానం విరాజిల్లుతున్నదని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. సోమవారం చిల్పూర్‌గుట్ట దేవస్థాన ప్రాంగణంలో పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థంగా, వారి సతీమణి పొట్లపల్లి సుభద్రాదేవి సహకారంతో లక్షా 53వేల రూపాయల వ్యయంతో నూతనంగా వేయబడిన బోర్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్‌గుట్ట చైర్మన్‌గా పొట్లపల్లి శ్రీధర్ రావు,పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బుగులు వెంకటేశ్వరుని ప్రాంగణం అనేకమార్పులు సంచరించుకున్నాయన్నారు. గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చెందాలని గుట్టప్రాంగణం అంతా అభివృద్ధి చేయాలని శ్రీధర్‌రావు,ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, సర్పంచ్ ఉద్దెమారి రాజ్ కుమార్, కార్యదీక్షులుగా ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తు న్నారని అభినందించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండ ల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, దేవస్థాన ధర్మ కర్తలు, మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, డైరెక్టర్లు శ్యాం రెడ్డి, రంగు హరీష్, సోషల్ మీడియా ఇం చార్జీ రంగు రమేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ వెంటనే స్పందించాలి : యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



టిఎస్పిఎస్సీ, ఎస్ఎస్సీ పేపర్ లీకేజీపై సీఎం కేసిఆర్ వెంటనే స్పందించాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బస్వగాని అనిల్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పేపర్ల లీకులపై అధికార ఎమ్మెల్యేలు ఇంత వరకు ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి తాటికాయల రాజేందర్, మారపాక శ్రీను, వసంత్, సంపత్, రషీద్, బాలు, టోనీ, విక్రమ్, వినయ్, పిట్టల రాజు, రాజశేఖర్, నాగేందర్, రఘు, రాజు, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

పాలకుర్తి ఎమ్మెల్యే సీటు రజకులకు కేటాయించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ సీటును రజకులకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నేషనల్ కో ఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ ఇన్చార్జి, ఓబిసి నాయకులు ఉల్లెంగుల యాదగిరి అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రంతో కలిసి యాదగిరి సోమవారం టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడాతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ రాజకీయ వారసునిగా పాలకుర్తి, హనుమకొండ అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు రజకులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డిని కోరామని తెలిపారు. 2009లో అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి నాలుగు ఎమ్మెల్యే సీట్లు అడగగా రెండు సీట్లు కాంగ్రెస్ పార్టీ కేటాయించిందని, ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు ఎమ్మెల్యే సీట్లు బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని టిపిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు అని తెలిపారు.



వరంగల్-ఖమ్మం రహదారిపై రోడ్డు ప్రమాదం - ఇద్దరు మృతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వరంగల్ ఖమ్మం ప్రధాన జాతీయ రహదారిపై మండలంలోని నాంచారి మడూర్ గ్రామం శివారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర గ్రానైట్ లారీ టాటా ఏసీ వాహనం ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలయ పాలెం మండలం అజ్మీర తండాకు చెందిన బాదావత్ రమేష్ (29), గుగులోతు వెంకన్న అనే రైతు మామిడికాయలను వరంగల్ మార్కెట్లో అమ్ముకొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా గ్రానైట్ లారీ ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. సోమవారం మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సంపత్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల యుగేందర్ రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు రడపాక ప్రదీప్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగాల కార్తీక్, శక్తి కేంద్ర ఇంచార్జీ తాళ్లపల్లి కిషోర్, శ్రీధర్, బల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



చిరుధాన్యాలతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈఓ తాళ్లూరి లత అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మిల్లెట్, డ్రై ఫ్రూట్స్‌తో కూడిన ఆహార పదార్థాల తయారీ శిక్షణ శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు లక్ష్యం స్వచ్ఛంద సంస్థ వారు అందిస్తున్న ఉపాధి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరుధాన్యాల ఆహార పదార్థాల ఉత్పత్తి, మార్కెటింగ్ అంశాలపై మహిళలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అంధత్వ నివారణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని ఈరవెన్నులో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబుతో కలిసి ఎంపీపీ నాగిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు,ఎంపీటీసీ గాదరి యాదగిరి, ఏఎన్ఎం సునీత, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ నలంద విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రం బీరప్పనగర్ లోని శ్రీనలంద విద్యార్థులు ఐఎన్‌టీఎస్ఓ 2వ లెవెల్‌లో 59 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హెడ్ మాస్టర్ పాలడుగుల రవీందర్ తెలిపారు. అంతేకాకుండ ఆలిండియా లెవెల్‌లో 2వ బహుమతి ఎస్.సునయనకు స్మార్ట్ వాచ్, జామెట్రిచాపీ సాధించారని, కన్సోలేషన్ బహుమతులు 8 వ్యాక్యూమ్ ఫ్లాస్కులు,13 జామెట్రీ బాక్సులు,7 హెడ్ సెట్స్, 28 మెరిట్ సర్టిఫికేట్‌లు అందచేశామని తెలిపారు. విద్యార్థులకు బహుమతులతోపాటు గోల్డ్ మెడల్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం చేతన్, ఆర్ఐ రాంకీ, జాక్ అకడమిక్ డీన్ డియా కన్న, ఎఓ యాకన్న,ప్రైమరీ ఇంచార్జ్ అశ్విని, ప్రీప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఇంటోస్ ఇంచార్జ్, నర్సమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీ కొని బాలుడు మృతి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మట్టెవాడ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సైకిల్ పై వెళుతున్న ఇద్దరి విద్యార్థినిలను ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటనలో వాసం హర్షిత్ అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. వర్షిత్ తండ్రి వాసం సారంగపాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన పూర్తి వివరాలు వెల్లడించారు. వర్షిత్ అతని స్నేహితుడు నవదీప్ ఇద్దరు కలిసి సైకిల్ పై వెళుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఉకే ప్రతీప్ ట్రాక్టర్ నిర్లక్ష్యంతో నడుపుతూ సైకిల్‌ను ఢీ కొట్టడంతో వర్షిత్ మృతి చెందినట్లు తెలిపారు. వర్షిత్ అదే గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు.

ఫోర్జరీ జమానతు పత్రాల తయారీ ముఠా అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్



ఫోర్జరీ జమానత్ పత్రాలను తయారుచేసి వివిధ న్యాయస్థానాలలో నిందితులకు బెయిల్ రావడానికి సహకరిస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు ఈస్ట్ జోన్ డీసిపి కరుణాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒకడైన ఉడుతల రవీందర్, వివిధ కేసుల్లో నింది తులుగా వున్న వ్యక్తులకు కోర్టు బెయిల్ ఇచ్చేందుకు గాను అవసరమయిన పత్రాలు, పూచికత్తు సంతాకాలను సులభంగా సష్టించేందుగాను సంగెం మండలంలోని సొమ్లతండా, పర్వతగిరి మండలంలోని మూడెత్తుల తండా, ఏనుగల్, చౌటపల్లి గ్రామలలోని సుమారు 50 మందికి పైగా వారిని సంప్రదించేవాడు. అలాగే వరంగల్, హనుమకొండ గ్రామాలకు సంబంధించిన పంచాయితీ రాజ్ విభాగాల రౌండ్ రబ్బర్ స్టాంపులు, గ్రా మ పంచాయితీ కార్యదర్శి పేరు మీదగా హైదరాబాద్లో తయారు చేయిం చిన రబ్బర్ స్టాంపులను వినియోగించుకోని బెయిల్ కోసం పూచీకత్తు ఇస్తున్న వ్యక్తుల పేర్ల మీద గ్రామ పంచాయితీ కార్యదర్శి జారీ చేసిన రీతిలో ధవీకరణ పత్రం, ఇంటి విలువ, ఇంటి పన్నుకు సంబంధించిన ఫోర్జరీ పత్రాలను సష్టించి బెయిల్ పత్రాలను కోర్టుకు అందజేసే సమయంలో ఫోర్జరీ పత్రాలతో పాటు పూచీకత్తు ఇస్తున్న వ్యక్తుల ఆధార్కార్డులతో పాటు సదరు పూచీకత్తు ఇస్తున్న వ్యక్తులను న్యాయమూర్తి ముందు హజరయ్యే వారు. సోమవారం ఉదయం టాస్క్ఫోర్స్ పోలీసులు, పర్వతగిరి పోలీసు ల ఏనుగల్లు ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు రవీందర్ వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేయగా అతని వద్ద అనధికారికంగా గ్రామపంచాయితీ కార్యదర్శి, పంచాయితీ రాజ్ విభాగా నికి సంబంధించి రౌండ్ షీల్డ్ రబ్బర్ స్టాంపులతో పాటు, ఇంటి విలువ, ఇంటి పన్ను రశీదులు దొరకడంతో నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడుతున్న నేరాలను అంగీకరించడంతో పా టు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు మిగతా నిందితులను అరెస్టు చేయడం జరిగిందని. ఈ ఫోర్జరీ బెయిల్ పత్రాలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టడంతో పాటు, ఈ ఫోర్జరీ పత్రాలను కోర్టుకు సమర్పించడం లో సహకరించిన వారిపై విచారణ చేపట్టడం జరుగుతుందని, అదే విధంగా ఈ ఫోర్జరీ పత్రాల వ్యవహారాన్ని కోర్టు అధికారుల దృష్టికి తీసుకపోవ డం జరుగుతుందని ఈస్ట్ జోన్ డీసిపి కరుణాకర్ తెలిపారు. ఇందులో బాగంగా వీరి పై వరంగల్ కమిషనరేట్ లోని పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో (04) కేసులు నమోదు అయ్యాయనీ తెలిపారు. ఇప్పటివరకు దర్యాప్తులో భాగంగా జమానతుదారులుగా 48 మందికి పైగా ఉన్నట్లు, ఉమ్మడి జిల్లాలోని 29 వివిధ కోర్టుల్లో వీరు దాదాపు 691 కేసులలో జమానతు దారులుగా వ్యవహరించినట్లు తెలిపారు. వివిధకేసుల్లో నిందితులుగా వున్న సమయం లో వారికి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు కావల్సిన పత్రాలు, పూచికత్తు సంతకాలను ఫోర్జరీ చేసి ధ్రువీకరణ పత్రాలను సష్టిస్తున్న ముగ్గురు సభ్యుల . ఉడుతల రవీందర్ (పంథిని), బానోత్ వెంకన్న (సోమలా తండా), బానోత్ నరసింహ (సోమలా తండా-సంగెం మండలం)తో గ్యాంగ్ను టాస్క్ఫోర్స్, పర్వతగిరి పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితుల నుండి మూడు సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనం, రూ.3వలే నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గుర్తించడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఏసిపి ఎం.జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు కొమ్మూరి శ్రీనివాసరావు, పర్వతగిరి ఎస్సై దేవేందర్, టాస్క్ఫోర్స్ ఎస్ఐలు లవణ్ కుమార్, నిస్సార్ పాషా, శరత్ కుమార్, ఏఏవో సల్మాన్ పాషా, హెడ్కానిస్టేబుల్ అశోక్, స్వర్ణలత, కానిస్టేబుళ్లు శ్రవణ్ కుమార్, నాగరాజు, సురేష్, కరుణాకర్, రాజేందర్, శ్యామ్, ప్రభాకర్, దయాసాగర్, మహబూబ్ పాషా లను అబినందించారు.

పింగళి కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వడ్డేపల్లి లో గల పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్ నందు డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను సోమవారం సాయంత్రం పింగళి ప్రభుత్వ కళా శాల లో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఐలయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ ఈ పరీక్షలకు మొత్తం 514 మంది దరఖాస్తు చేసుకోగా 463 మంది పరీక్ష రాయగా 276 మంది 59.61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బీఏ బీకాం బీఎస్సీ విభాగాల వారీగా ఈ క్రింది విధంగా బి ఏ విభాగం మొత్తం 44 మంది పరీక్ష రాయగా 27 మంది ఉత్తీర్ణత(61.36 శాతం) ఉత్తీర్ణులయ్యారన్నారు. బీకాం విభాగంలో 138 మంది పరీక్ష రాయగా 82 మంది (59.42%) ఉత్తీర్ణత సాధించారు అన్నారు. బీఎస్సీ విభాగంలో 281మంది పరీక్ష రాయగా 167 మంది(59.43.) ఉత్తీర్ణతసాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ మల్లారెడ్డి కళాశాల రిజల్ట్స్ ను క్యూఆర్ కోడ్ విధానంలో విడుదల చేస్తూ కళాశాలలో అమ్మాయిలు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల విభాగం అధికారి డాక్టర్ రామకష్టారెడ్డి, అడిషనల్ కంట్రోలర్స్ డాక్టర్ రేణుక, శిరీష వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. సుహాసిని, అకాడమీ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ గంప రజిత డాక్టర్ మాధవి డాక్టర్ భాస్కర్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వస్తున్న ధరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దర ఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, డిఆర్డిఏ పిడి ఆకవరం శ్రీనివాస్కుమార్లు దరఖాస్తులను తీసుకొని, వీటి పై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి లో మొత్తం 79 ధరకాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అధికారులు సాంబశివరావు, జగదీశ్వర్,మేన శ్రీను, జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లరావు, బీసీ సంక్షేమ అభివద్ధి శాఖ అధికారి రాం రెడ్డి, శ్రీనివాస్, మైనింగ్ నర్సిరెడ్డి, కిరణ్ ప్రకాష్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే

అంబేద్కర్ కు నిజమైన నివాళి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-శాయంపేట

కుల మతాలు నశించి సమ సమాజ నిర్మాణం జరిగినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి సోమవారం చేరుకోగా ఎబి ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ స్వాగతం పలికి మద్దతు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మతవాదుల, కులవాదుల నుండి కాపాడేందుకు కెవిపిఎస్ ముందు వరసలో ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ విశిష్టతను తెలియజేసేలా ఐదు రోజుల బైక్ ర్యాలీతో ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు. అంబేద్కర్ జయంతితో హనుమకొండ అంబేద్కర్ భవన్ తో ఈ బైక్ ర్యాలీ ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు సాంబయ్య, బొట్ల కుమార్, మండల కార్యదర్శి మామిటి రమేష్, రాజేష్, మనోజ్, ఉదయ్ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులు రాయితీని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోదారులు ప్రభుత్వం అందించే రాయితీని వినియోగించుకోవాలని ఎన్పీడీసీఎల్ సీజీఎం అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పెంచికల పేట, నీరుకుళ్ల గ్రామాలలో నిర్వహించిన పోల్ టు పోల్ ప్రత్యేక తనిఖీల పర్యవేక్షణలో ఎన్పీడీసీఎల్ సీజీయం అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ కాలనీల వాసులు మీటర్ల ద్వారా మీటర్ల ద్వారా విద్యుత్ సరఫరా వాడాలని అక్రమంగా వాడుకుంటే విద్యుత్ చౌర్యం క్రింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లును చెల్లించి సంస్థకు సహకరించాలని సూచించారు. అవగాహన కార్యక్రమానికి ఆకర్షితులై 100 మంది ఎస్సీ ఎస్టీ కుటుంబాలు రూ.1050తు చెల్లించి మీటర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేసుకోగా ప్రజా ప్రతినిధుల ముందుకు వచ్చి 15వ తేదీ వరకు మీటర్లు కట్టిస్తామని రాతపూర్వకంగా రాసిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈవెంకట రమణ,హన్మకొండ డిఈ సౌ మ్యా నాయక్, డిఈ ఎంఆర్టి శ్రీధర్,ఎడిఈ పరకాల దేవేందర్, ఎడిఈ డిపిఈ రఘు,పరకాల రూరల్,టౌన్ ఎఈలు,డిపిఈ, సబ్ఇంజినీర్లు, సర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్రంపై... ఉత్తర యుద్ధం

నవతెలంగాణ-ఖానాపురం



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని మండలంలోని ధర్మ రావుపేట, మంగళవారి గ్రామాల పరిధిలోని రైతులు, ఉపాధి హామీ కూలీలు తపాలా కార్డుల ద్వారా గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ కి సందేశాన్ని తపాలో పోస్ట్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట రామ నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలో పెత్తనం చేస్తున్న బిజెపి ప్రభుత్వం కుట్ర పట్టిందని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే ఉపాధి హామీ విధుల నుండి 30 కోట్లు కోత విధించింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని ప్రభావం ఉపాధి హామీ కూలీల పైపడి సరిపడా పని దినాలు అందడం లేదని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం 275 రూపాయలు రోజువారి కూలీ ఉపాధి హామీ కూలీలకు ఇవ్వాల్సి ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కనీసం వంద రూపాయలు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో బిజెపి ప్రభుత్వం ఉందని, దానిని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని తప్పనిసరిగా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు కమిటీ కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, ధర్మ రావు పేట గ్రామ సర్పంచ్ వెన్ను శతి పూర్ణచందర్, మంగళ వారి పేట గ్రామ సర్పంచ్ లావుడ్యా రమేష్, ఉపసర్పంచ్ దబ్బెట ఉపేందర్, కొడ్తిమాట్ తండా సర్పంచ్ సుమన్, వేప చెట్టు తండా సర్పంచ్ భూక్య పద్మ వెంకన్న మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలు,మంగళ వారి పేట ఫీల్డ్ అసిస్టెంట్ పులిగిల్ల శ్రీశైలం, షేక్ ఫరీద్, కలకోటి స్వామి,మచ్చ ముత్తయ్య, జలగం బాబు, మాలోత్ లింగ నాయక్, భూషి బోయిన రాజు, తేజావత్ కష్ణ, గొంది నరసయ్య, గొంది నాగేష్, చింత నాగమ్మ ఇరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : రైతాంగం ఉత్తర యుద్ధంలో కార్యక్రమానికి పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ కన్వీనర్ కంది కష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎం డి రఫీ, జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కష్ణ చైతన్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తర యుద్ధం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి నమ్మిండ్ల సురేష్, మంచాల రజనీకాంత్, మాదాసి కుమార స్వామి, సన్నిరైతు కూలీలు, క్లస్టర్ బాధ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేతనజీవుల బాధలు అంతా ఇంతా కాదు

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వ వేతనజీవుల బాధలు అంతా ఇంతా కాదు అని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసి యేషన్ (ట్రెంగ) వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండమల్ల రవి, హను మకొండ జిల్లా అధ్యక్షులు బుక్యా, నరసింహ నాయక్, జనగామ జిల్లా అధ్యక్షులు దండు ఉపేందర్ ఆవేదన వ్యక్తంచేశా రు. నేటి వరకుకూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని జిల్లాలలో వేతనాలు అందలేదు. మన బంగారు తెలం గాణలో ప్రతీ నెలా 1 తేదీ వస్తే చాలు ఇంటికిరాయి, పాలబిల్లు, కరెంట్ బిల్లు స్కూల్, కాలేజీ ఫీజులు, నిత్యావసర సరుకుల ఖాతాలు చెల్లించుట ఋణాలు తీసుకున్నవాటి కిస్తీలు సకాలం లో చెల్లించక చెక్కులుబౌన్స్ అయి అపరాధ వడ్డీలు చెల్లించవల సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చి పెడుతున్న మాకు ప్రతీ నెల ఒకటవ తేదీన వేతనాలు అందించాలని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ అన్ని జిల్లాల కార్యవర్గం ముక్త కంఠంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది వారు తెలిపారు.

భూ సమస్య పరిష్కరించే వరకు మద్దతు

నవతెలంగాణ-లింగాలఘనపురం



తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామ కురుమల భూ సమస్య పరిష్కరించే వరకు లింగాల గణపురం కురుమ సంఘం మండల కమిటీ వారికి మద్దతుగా నిలుస్తుందని సంఘం మండలాధ్యక్షుడు బండ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి సంపత్,కురుమ సంఘం జిల్లా నాయకులు చౌదరిపల్లి విజయభాస్కర్, చౌదరిపల్లి శేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ తన ప్రసంగాల్లో కురుమలను నీతి నిజాయితీపరులుగా రాష్ట్రమంతా తన ప్రసంగంలో వివరించారని అది విస్మరించి కొందరు కురుమల గురించి చులకన చేసి మాట్లాడడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, శాసనసభ్యులు, జిల్లా ప్రజా ప్రతినిధులు భూ సమస్యను పరిష్కరించాలని కురుమల న్యాయం చేయాలని కోరారు. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కురుమ సంఘం నాయకులు గొరిగే మదారు, నకీర్త రాములు, పిక్క బీరప్ప, నకీర్త శ్రీను, శ్రీనివాస్, సిద్ధులు, రూపేష్, కష్ణ పాల్గొన్నారు.

'బలగం' లాంటి చిత్రం సమాజానికి అవసరం : ఎస్ఐ రాజు

నవతెలంగాణ-పెద్దవంగర



బంధాలకు విలువ నిచ్చే 'బలగం' లాంటి చిత్రం సమాజానికి చాలా అవసరమని ఎస్సై రాజు అన్నారు. సోమవారం మండలంలోని అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో 'బలగం' సినిమాను గ్రామ ప్రముఖులు తోటకూర శ్రీనివాస్ అమ్మమ్మ-తాత బొమ్మరబోయిన రామలక్ష్మి, వెంకన్నల జ్ఞాపకార్థం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ కలిగిన 'బలగం' సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఇంట్లో ఎవరైనా చనిపోతే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో కళ్లకుకట్టినట్టు ఆవిష్కరించారన్నారు.ఇవన్నీ మనచుట్టూ జరిగే విషయాలే అయినా వాటిని అత్యంత సహజంగా చిత్రీకరించారని పేర్కొన్నారు. ఇలాంటి చిత్రాలను గ్రామాల్లో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. సినిమాచూస్తూ పలువురు కంటతడి పెట్టారు. బలగం వీక్షించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జెడ్పీ ఉన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, శరపంజరం నటుడు గట్టు నవీన్, నాయకులు కాసోజు సోమచారి, బొమ్మరబోయిన రవి, సందీప్, సుధాకర్, ప్రజలు ఉన్నారు.

వారాంతపు సంతలో దొంగల చేతివాటం

సెల్‌ఫోన్‌లు అపహరిస్తున్న దొంగలు -లబోదిబోమంటున్న బాధితులు

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలోజరిగే వారాంతపు సంతలో చోరీ జరుగుతుంది.సోమవారం జరిగే సంతకు పాలకుర్తి మండలంతోపాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు కూరగాయలు తీసుకునేందుకు రావడంతో గుర్తు తెలియని వ్యక్తులు చాకచక్యంగా సెల్‌ఫోన్‌ల దొంగతనానికి పాల్పడుచున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రతివారం జరిగే సంతలో చోటు చేసుకుంటున్నాయని బాధితులు వాపోతున్నారు. ఒక్కో సెల్లు విలువ సుమారు 20 వేల నుండి 50 వేల వరకు ఉండటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. లక్షల ఆదాయం ఉన్న పాలకుర్తి సంతకు వేలాదిమంది కూరగాయల కొనుగోళ్లతో పాటు, పశువులు, గొర్రెలు, మేకల కొనుగోళ్లకు రావడంతో జనం రద్దీఎక్కువగా ఉంటుంది. సంతలో నిఘా నేత్రాలు లేకపోవడంతో గ్రామపంచాయతీతో పాటు పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు చర్చించుకుంటున్నారు. సంతలో సీసీ కెమెరాలు లేకపోవడంతోనే దొంగలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సెల్లులను దొంగిలిస్తున్నారని అన్నారు. వారాంతపు సంతలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా గ్రామ పంచాయతీతో పాటు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

ఎంజీఎం కోవిడ్ వార్డులో మాక్‌డ్రిల్

నవతెలంగాణ-మట్టెవాడ

దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అనుసార ప్రకారం వరంగల్ జిల్లాలో కోవిడ్ నియంత్రణ కోసం ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వరంగల్ జిల్లా వైద్యాధికారి కే.వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎంజీఎం హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా కోవిడ్ నోడల్ ఆఫీసర్, సంబంధిత సిబ్బంది కలిసి ఎంజీఎంలో ఎన్నిబెడ్లు కోవిడ్‌కు అనుకూలంగా ఉన్నయో అని ఆరా తీశారు. కోవిడ్ ఉధృతంగా ఉంటే ప్రజలను రక్షించడంలో భాగంగా కావలసిన ఆక్సిజన్ వెంటి లెటర్లు, బెడ్స్ తదితరాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ అధ్వర్యంలో నర్సంపేటలో సిహెచ్‌సీని సూపరిండెంట్ డాక్టర్ గోపాల్ సంబంధిత సిబ్బందితో బెడ్ల సంఖ్య మొదల వివరాలను తెలుసుకున్నారు.సిహెచ్‌సీ వర్ధన్నపేటలో డాక్టర్ గోపాలరావు, వర్ధన్నపేట సూపరిండెంట్ డాక్టర్ నరసింహస్వామితో సంబంధిత సిబ్బందితో చర్చించి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రజలంతా కోవిడ్ రాకుండా మాస్కులు ధరించాలని, చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని, వ్యక్తిగత దూరాన్ని పాటించాలని, కోవిడ్ లక్షణాలు ఉంటే వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా పరీక్షలు నిర్వహించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని, వ్యాధి లక్షణాలు ఎక్కువగా ఉన్నట్లయితే డాక్టర్ల సలహా ప్రకారం హోం ఐసోలేషన్ లేదా హాస్పిటలైజేషన్ ఉండాలని కోరారు.



విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-సుబేదారి



విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్క రించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్య దర్శి తిరువరంగం ప్రభాకర్ అన్నారు.సమస్యల పరిష్కారానికై ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ, స్టేట్ గవర్నమెంట్ పె పెన్షనర్స్ అసోసియేషన్లు సంయుక్తంగా సోమ వారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జిగా టీఎస్ జి ఆర్ ఈఏ రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కుందూరు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇ.నరసింహారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పెన్షనర్లకి క్యాష్ లెస్ మెడికల్ ట్రీట్మెంట్ అన్ని కార్పొరేట్ హాస్పిటల్‌లో కల్పించాలని అన్నారు. ప్రతినెల మొదటి తేదీననే పెన్షన్ చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఆర్‌లను విడుదల చేసి బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలన్నారు. పెన్షన్ కమ్యూటేషన్ 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాలకే ఫలితం చేయాలని అన్నారు. నూతన పిఆర్సిని ప్రకటించి ఐఆర్ మంజూరు చేయాలని,పెన్షనర్లందర్నీ ఇన్కమ్ టాక్స్ నుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్షలో జిల్లా కార్యదర్శి కాజామోహినుద్దీన్, సమ్మారెడ్డి,నారాయణ రావు,వెంకట్ రెడ్డి, హనుమకొండ యూనిట్ అధ్యక్షులు మాదిరెడ్డి మల్లారెడ్డి, సంజీవరెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు అత్యధిక సంఖ్యలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ప్రతినిధి బృందం కలిసి వెళ్లి జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి ద్వారా ప్రధానమంత్రి,ముఖ్యమంత్రిలకు డిమాండ్‌లతో కూడిన రెండు మెమోరాండంలను సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.

యాంత్రీకరణతోనే రైతులకు మేలు

ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రస్తుత వేగవంతమైన జీవన ప్రయాణంలో యాంత్రీకరణతోనే రైతులకు మేలు కలుగుతుందని వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో వర్దన్నపేట ఎమ్మెల్యే చేతుల మీదుగా హసన్పర్తి శాంతి మండల సమాఖ్యకు ప్రభుత్వం ద్వారా మంజూరైన యంత్ర పరికరాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు రైతులకు వ్యవసాయ యంత్ర పనిముట్లను అందజే స్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని సులభంగా చేసుకొని అధికదిగుబడులు సాధించి లబ్దిపొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆకుతోట ప్రభాకర్, సీసీ అరుణ, ఎంపీపీ కేతపాక సునీతరాజు, జెడ్పీటీసీ రేణికుంట్ల సునిత ప్రసాద్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వీసం సురేం దర్ రెడ్డి, నేరెల్ల రాజు పాల్గొన్నారు.

విద్యార్థి వికాసం జరగాలి : కేయూ వీసీ రమేష్

నవతెలంగాణ-కేయూ క్యాంపస్



విద్యార్థుల్లో వికాసం అభివృద్ధి చెందాలని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రణధీర్ రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ విద్యా కళాశాల సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ పరిధిలోని విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌లోతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిదిగా విచేసి ప్రసంగించారు, గతంతో పోలిస్తే నేటి విద్యార్థి వ్యాపకాలు చాలా పెరగాయి అని, ఉపాధ్యాయులు వారిని మౌల్డ్ చేయాలనీ, ఉన్నతమైన వత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ప్రమాణాలు, నిబంధనలు తప్పని సరిగా అమలు జరగాలని, అడ్మినిస్ట్రేషన్ పరంగా ఉన్న సమస్యలు తన దష్టికి తేవాలని, బాధ్యత తో వ్యవహరించాలని, సిలబస్ కు పరిమితం కాకుండా వికాసం జరగాలని, కేవలం ఉపాధ్యాయునికి మాత్రమే సాధ్యం అన్నారు, ఈ కార్యక్రమంలో గౌరవ అతిదిగా విచేసిన రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ వీక్ కావద్దు అని అన్నారు, డీన్ ఆచార్య ఎన్ రామనాద్ కిషన్ మాట్లాడుతూ మారుతున్నా పాఠ్య ప్రణాళికలకుకు అనుగుణంగా బోధనా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ



ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా కష్టపడి పని చేసి మరిన్ని అవార్డులు సాధించాలని అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. మన కంపెనీ అభివృద్ధి మన చేతుల్లో ఉండేవి. కష్టపడి సాధించలేనిది అంటు ఏమీ ఉండదని కష్టపడితే అవార్డులు ఇలా వస్తాయని అన్నారు. టిఎస్ఎఫ్ఎపి డిసివరకు చాలా కేటగిరిలో అవార్డులు వచ్చాయని అన్నారు. వినియోగదారుల సేవే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టన్(హెచ్ సిలింఎంఎం) శ్రీ జి.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కమర్షియల్) శ్రీమతి పి.సంధ్యారాణి, ఇంచార్జ్ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ వి.తిరుపతిరెడ్డి గార్లు, సీ.జియంలు మోహన్రావు, టీ.మధుసూదన్, ప్రభాకర్, రవీంద్రనాద్ కిషన్. రాజుచౌహాన్, కంసింగ్ గార్లు జాయింట్ సెక్రటరీ జె.రమేష్ గారు, కంపెనీ కార్యదర్శి వెంకటేశం యు అన్నపూర్ణ, శ్రీనివాస్, డియు ఆమె కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.